www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి
TELANGANA RISING CURE - PURE - RARE



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:17 WEDNESDAY ,MAY 27,2026 PAGES:8 COST: 4 /-
ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 17 బుధవారం 27 మే 2026 పేజీలు :8 వెల: 4/-

# రైతులకు సాగునీరు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం



-జిల్లాల్లో సాగునీటి రంగానికి ప్రాధాన్యత
-ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
-మంత్రి జూపల్లి కృష్ణారావు

మే 26 హంసకలం వార్త :నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని, భూ సేకరణ పనులను రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని పాలమూరు రంగారెడ్డి వటేం 8వ ప్యాకేజ్ హౌస్ గెస్ట్‌హౌస్‌లో నాగర్‌కర్నూల్,వనపర్తి జిల్లాల్లో కొనసాగుతున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల కేఎల్ఐ, డిండి,ఉమామహేశ్వరం బాలెన్సింగ్ రిజర్వాయర్, అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్,

2లో..





# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ మోసం

-తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్న రాంచందర్ రావు
-హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని మండిపాటు
-కాంగ్రెస్ ప్రభుత్వానికి మజ్లిస్ పార్టీయే ముఖ్యమని వ్యాఖ్య

మే 26 హంసకలం వార్త : ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తూ పేదలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఎంఐఎం ఒత్తిడికి లొంగి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు 2లో..

## హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై తగలబడ్డ ఎయిర్ ఇండియా బస్సు



-పెద్ద అంబర్ పేట సమీపంలో ఎయిర్ ఇండియా బస్సులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు
-చాకచక్యంగా బస్సును రోడ్డు పక్కన ఆపేసిన డ్రైవర్
-ప్రమాదం కారణంగా రహదారిపై భారీగా నిలిచిన ట్రాఫిక్

2

## ఖబర్దార్ కొప్పుల ఈశ్వర్- నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు



2

ప్రజల మధ్య ఉంటున్న ప్రజా ప్రతినిధిని నేను
మాజీ మంత్రి కొప్పుల పై మంత్రి అడ్లూరి ఫైర్

మే 26 హంసకలం వార్త : ప్రజల కోసం పనిచేస్తున్న తనపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపడ్డారు

# పంట వ్యర్థాల దహనంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి...



రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి...
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మే 26 హంసకలం వార్త : రాష్ట్రంలో పంట వ్యర్థాల ను కాల్చడం వల్ల భూసారం, పర్యావరణం, ప్రజారోగ్యం పై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు. పంట వ్యర్థాల దహనాన్ని పూర్తిగా నివారించే దిశగా రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు నిర్వహించిన "రైతు నేస్తం" కార్యక్రమంలో మంత్రి 2లో..

## ఎంజీబీఎస్‌లో ఆర్టీసీ బస్సులో మంటలు..



హైదరాబాద్ ఎంజీబీఎస్‌లో ఆర్టీసీ బస్సులో అగ్నిప్రమాదం
గద్వాల డిపోకు చెందిన బస్సులో చెలరేగిన మంటలు
భయంతో బస్సు దిగి పరుగులు తీసిన ప్రయాణికులు
సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం

# తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత... రేవంత్ సర్కారుపై ఫిర్యాదు



-భూసేకరణ బాధితుల సమస్యలపై గవర్నర్‌ను కలిసిన కవిత
-ఖమ్మం, పరిగి, ఆర్ఆర్ఆర్ బాధితుల సమస్యలను వివరించిన కవిత
-రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
-బాధితులకు న్యాయం జరగకపోతే మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరిక

మే 26 హంసకలం వార్త : రాష్ట్ర ప్రభుత్వ భూసేకరణ కారణంగా నిరాశ్రయులైన బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కె. కవిత గవర్నర్‌ను కోరారు. మంగళవారం ఆమె ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్, పలువురు బాధితులతో కలిసి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్‌భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్లు కూల్చివేతకు గురైన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, పరిగి మండలం కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్క్ కోసం జారీ చేసిన భూసేకరణ నోటీసును రద్దు చేయాలని వారు 2లో..

# ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటం కష్టం




లొంగిపోయిన మావోయిస్టు దంపతులకు చెక్కులు అందజేసిన డీజీపీ

మే 26 హంసకలం వార్త : ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు చేపట్టిన సాయుధ పోరాటం కష్టంగా మారిందని ఆ పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు పసునూరి నరహరి వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో మాజీ మావోయిస్టులు నరహరితో పాటు ఆయన భార్య ధనమ్మను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ సమక్షంలో మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా లొంగిపోయిన నరహరి మీడియాతో మాట్లాడుతూ... 2లో..

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ మోసం..

నగరంలో డివిజన్ల ఏర్పాటుపై అధికారులకే క్లారిటీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మజ్లిస్ పార్టీయే ముఖ్యమని, నగర ప్రజలు కాదని విమర్శించారు. భాగ్యనగరంలో తాగునీటి ఎద్దడి, కాలుష్య నియంత్రణపై ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, చిన్న వాన పడితేనే నగరం మునిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో నేతలు రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకోగా, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఆ రంగం పూర్తిగా కుదేలైందని రామచందర్ రావు ఆరోపించారు. హైదరాబాద్‌ను నిజమైన విశ్వనగరంగా మార్చడం, అవినీతి రహిత పాలన అందించడం ఒక్క బీజేపీకే సాధ్యమని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పి, బీజేపీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత... రేవంత్ సర్కారుపై ఫిర్యాదు

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్లు కూల్చివేతకు గురైన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, పరిగి మండలం కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్క్ కోసం జారీ చేసిన భూసేకరణ నోటీసును రద్దు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు. అలాగే, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ మార్పు, ఇతర భూసేకరణ సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళల ఇళ్లను కూల్చివేస్తున్నారని, రేవంత్ రెడ్డి ఒక నిర్దయుడైన ముఖ్యమంత్రి అని, కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గమైన పాలన అందిస్తోందని ఆమె విమర్శించారు. వంద రూపాయల చీరలు పంచి బాధితులను లక్షాధికారులను చేశానని సీఎం అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. తమ పోరాటాల ఫలితంగా వెలుగుమట్ల బాధితులకు అదే స్థలంలో భూమి కేటాయించడానికి ప్రభుత్వం అంగీకరించిందని, పరిగి, ఆర్ఆర్ఆర్ భూసేకరణ ప్రక్రియలను నిలిపివేసిందని కవిత తెలిపారు. ఇవి పాక్షిక విజయాలని, సంపూర్ణ న్యాయం కోసం కేంద్రం ప్రమేయం అవసరమని, అందుకే గవర్నర్‌ను కలిశామన్నారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారని, అన్ని అంశాలపై నివేదిక తెప్పించుకుని న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో మరోసారి ఉద్యమబాట పడతామని ఆమె హెచ్చరించారు.

## హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై తగలబడ్డ ఎయిర్ ఇండియా బస్సు

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఈరోజు ఒక ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పెద్ద అంబర్‌పేట సమీపంలో ఓఆర్ఆర్‌పై ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన ఒక బస్సులో అకస్మాత్తుగా భారీగా మంటలు చెలరేగాయి. బస్సు వేగంగా వెళుతున్న సమయంలో ఒక్కసారిగా వాహనం వెనుక భాగం నుంచి దట్టమైన పొగలు రావడాన్ని లోపల ఉన్న ప్రయాణికులు గమనించారు. ప్రయాణికులు వెంటనే డ్రైవర్‌ను అప్రమత్తం చేయడంతో, ఆయన క్షణాల వ్యవధిలో చాకచక్యంగా వ్యవహరించి బస్సును రోడ్డు పక్కన నిలిపివేశాడు. ప్రయాణికులు కిందకు దిగుతుండగానే మంటలు బస్సు మొత్తానికి వేగంగా వ్యాపించాయి. ఓఆర్ఆర్‌పై బస్సు విపరీతమైన మంటలతో, భారీగా ఎగసిపడుతున్న పొగలతో తగలబడుతుండటంతో ఆ మార్గంలో వెళుతున్న ఇతర వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదం కారణంగా రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్లతో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం బస్సులో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## పథకం ప్రకారం హత్య..



మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు జయరాములు తనకు వారసత్వంగా వచ్చిన మూడు ఎకరాల భూమిని గతంలో తన తమ్ముడు కృష్ణయ్యకు కౌలుకు ఇచ్చాడని, అనంతరం తిరిగి స్వయంగా సాగు చేసుకోవడం ప్రారంభించడంతో కుటుంబ సభ్యుల మధ్య భూమి, గెట్టు, ఇంటి హద్దుల విషయంలో తరచూ వివాదాలు నెలకొన్నాయని తెలిపారు. ఈ క్రమంలో నిందితులు మేకల కిరణ్, అతని భార్య మౌనిక, కిరణ్ తల్లిదండ్రులు కృష్ణయ్య, లక్ష్మమ్మ, మరో వ్యక్తి రామచంద్రు కలిసి జయరాములను హత్య చేయాలని ముందుగానే పథకం రచించినట్లు ఎస్పీ వెల్లడించారు. సోమవారం సాయంత్రం జయరాములు పొలం వద్దకు వచ్చిన సమయంలో గ్రామ ఆర్చ్ సమీపంలో అడ్డగించి గొడ్డలితో దాడి చేసి హత్య చేసినట్లు తెలిపారు. హత్య అనంతరం నిందితులు గ్రామం విడిచి పారిపోయారని, కేసు నమోదు చేసిన వెంటనే ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి సూర్యాపేట హైటెక్ బస్ స్టాండ్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, నాలుగు సెల్ ఫోన్లు, ఒక స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిందితులకు గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదన్నారు. భూమి, ఆస్తి తగాదాలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని, ఓర్పు కోల్పోయి హత్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. భూమి వివాదాల కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్షలు కూడా పడుతున్నాయని గుర్తుచేశారు. కేసును వేగంగా ఛేదించిన డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## రైతులకు సాగునీరు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం

ముఖ్యంగా కాలువల నిర్మాణం, రిజర్వాయర్ల అనుబంధ పనులు, పంప్‌హౌస్‌ల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్ల కల్పన వంటి అంశాలపై చర్చించారు. ఇంకా భూ సేకరణలో పెండింగ్‌లో ఉన్న కేసులు, రైతులకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలను కూడా మంత్రి సమీక్షించారు. ప్రాజెక్టుల పనులు ఆలస్యం కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి పనిని గడువులోపు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా భూ సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. పరిహారం చెల్లింపుల్లో జాప్యం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరించారు. కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడం వల్ల నిర్మాణ పనులు నిలిచిపోయినట్లు తెలియజేయగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్ లకు సూచించారు. నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలు ప్రధానంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతాలు కావడంతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే వేల ఎకరాలకు నీరు అందే అవకాశం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీని ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తి కూడా గణనీయంగా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సాగునీటి ప్రాజెక్టు రైతుల భవిష్యత్తుకు బలమైన ఆధారమని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఉమ్మడి జిల్లా లోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల సందర్శనకు రానున్నట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లే ప్రధాన సమస్యల పరిష్కారానికి కావాల్సిన అనుమతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమతమ నియోజకవర్గ పరిధిలోని ఉన్న భూ సేకరణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల సమస్యలను మంత్రి వివరించారు. ఇరిగేషన్ శాఖల అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఖబర్దార్ కొప్పుల ఈశ్వర్-నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు

ప్రజల కోసం పనిచేస్తున్న తనపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్యులపై మోయలేని భారం పడుతుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సంక్షేమాన్ని మరిచిపోయారని మంత్రి అడ్లూరి అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా భవన్ నిర్మాణం చేసుకుంటే కేటీఆర్, హరీష్ రావులు జన్వాడలో ఫామ్ హౌస్ నిర్మాణం చేసుకున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ఏనాడు విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేయలేదని మంత్రి అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమానికి ఒక వసతిగృహం నిర్మించలేదని మంత్రి ఆరోపించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ధర్మారం మండలంలోని మిగులు భూములను పేద ప్రజలకు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. ఇప్పటికే ధర్మారం మండలంలోని బొమ్మ రెడ్డి పల్లి లో 72 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జాదారుల కబంధ హస్తాల నుంచి విడిపించామని నర్సింగాపూర్ లో అనర్హుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను తీసుకొని పేద ప్రజలకు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. 2023 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్నానని మంత్రి అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని ప్రజల పక్షాన ఉన్న తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న ఈశ్వర్ కు హితబోధ చేస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## పంట వ్యర్థాల దహనంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి...

పంట వ్యర్థాల దహనాన్ని పూర్తిగా నివారించే దిశగా రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు నిర్వహించిన "రైతు నేస్తం" కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పంట వ్యర్థాలను కాల్చడం అనేది కేవలం రైతులకే సంబంధించిన విషయం కాదని, ఇది సమాజం మొత్తం బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలు మరియు గ్రామస్థాయి స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి పంట అవశేషాలను కాల్చకుండా కలియదున్నే పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం పదార్థం, ఉపయోగకర సూక్ష్మజీవులు నశించి భూసారం క్షీణిస్తుందని, తద్వారా పంటల దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా గాలి కాలుష్యం పెరిగి శ్వాసకోశ, కంటి, చర్మ సంబంధిత అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల పంట వ్యర్థాలను కాల్చే సమయంలో సంభవించిన అగ్ని ప్రమాదాల్లో రైతులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను ప్రస్తావిస్తూ రైతులు అత్యంత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పంట అవశేషాలను కలియదున్నడం ద్వారా నేల సేంద్రియ కర్బనం పదార్థం పెరిగి భూసారం మెరుగుపడటంతో పాటు నేల తేమ నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, ఎరువుల వినియోగ వ్యయం తగ్గి పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. రైతులకు అవసరమైన రోటావేటర్లు, మల్చర్లు, శ్రెడర్లు, వంటి వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త రామాంజనేయులు పంట వ్యర్థాల దహనం వల్ల కలిగే శాస్త్రీయ, పర్యావరణ నష్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తమ పొలంలో పంట అవశేషాలను కలియదున్ని అధిక దిగుబడులు సాధించిన రైతులు రైతు నేస్తం కార్యక్రమంలో వారి స్వీయ అనుభవాలను ఇతర రైతులతో పంచుకునే అవకాశం కల్పించబడింది రైతులు పరమేశ్వర్ మంచిర్యాల జిల్లా, దేవేందర్ రెడ్డి హనుమకొండ జిల్లా, శంకర్ అల్లీపూర్ నుండి, గంగారెడ్డి కల్లెడ జగిత్యాల నుండి శ్రీనివాసరెడ్డి కొత్తగూడెం జిల్లా నుండి హాజరై తమ అనుభవం పంచుకున్నారు. వ్యవసాయ కార్యదర్శి కె. సురేంద్రమోహన్ మాట్లాడుతూ పంట వ్యర్థాల దహనం వల్ల నేల నాణ్యత దెబ్బతినడమే కాకుండా పర్యావరణ కాలుష్యం పెరుగుతోందన్నారు. భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం, తగు మోతాదులో యూరియా వాడకం, పచ్చిరొట్ట పంటల సాగు, పంట అవశేషాల కలియదున్నడం వంటి అంశాలపై వ్యవసాయ శాఖ విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. రైతులు తమ ప్రాంత వ్యవసాయ అధికారులను సంప్రదించి శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేపట్టాలని సూచించారు. పంట వ్యర్థాలను కాల్చడం పర్యావరణ పరిరక్షణ నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని, సంబంధిత చట్టాల ప్రకారం జరిమానాలు విధించే అవకాశముందని అధికారులు సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భూసార సంరక్షణ కోసం రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా కలియదున్నే పద్ధతులను అనుసరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

## ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటం కష్టం

ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు చేపట్టిన సాయుధ పోరాటం కష్టంగా మారిందని ఆ పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు పసునూరి నరహరి వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో మాజీ మావోయిస్టులు నరహరితో పాటు ఆయన భార్య ధనమ్మను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ సమక్షంలో మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా లొంగిపోయిన నరహరి మీడియాతో మాట్లాడుతూ..జార్ఖండ్,తెలంగాణతో పాటు మిగతా ప్రాంతాల్లో సాయుధ పోరాటం పరంగా అనేక నష్టాలు చేశామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం కల్పించిన అవకాశాలు కారణంగానే తాము ప్రజా జీవితంలోకి వచ్చామని స్పష్టం చేశారు. జార్ఖండ్‌లోని మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యుడు మిసిరి బెస్రా అనుమతితోనే తాము ప్రజా జీవితంలోకి వచ్చామని తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కుల సాధన చట్టపరంగానే జరగాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. లొంగిపోయిన మావోయిస్టులకు తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయలు,సాయుధ పోరాటంలో చోటు చేసుకున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రజా జీవితంలోకి రావాలని మావోయిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావును నరహరి కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు డీజీపీ సీవీ ఆనంద్‌కు పసునూరి నరహరి కృతజ్ఞతలు తెలిపారు. మే 12వ తేదీన తెలంగాణ పోలీసులు ఎదుట మావోయిస్టులు నరహరితో పాటు ధనమ్మ లొంగిపోయారు. వీరిని మంగళవారం మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వం తరఫున వారికి డీజీపీ నగదు చెక్కులను అందజేశారు. అజ్ఞాతంలో ఉన్న 47 మంది మావోయిస్టులు కూడా లొంగిపోవాలని ఈ సందర్భంగా డీజీపీ పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టు దంపతులు..చెక్కులు అందజేసిన డీజీపీ మావోయిస్టు పార్టీలో నాలుగున్నర దశాబ్దాల పాటు పసునూరి నరహరి అలియాస్ సంతోష్ పని చేశారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో మీడియా ఎదుట నరహరితో పాటు ఆయన భార్య ధనమ్మను తెలంగాణ పోలీసులు ప్రవేశపెట్టారు. లొంగిపోయిన వారిద్దరికి రూ.25 లక్షలు,రూ.20 లక్షలు చొప్పున డీజీపీ చెక్కులు అందజేశారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో తెలంగాణాకి చెందిన వారు ముగ్గురు,ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఒకరు,ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు 15,జార్ఖండ్ 13, ఒడిశాకు చెందిన 15 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని వివరించారు.

## ఎంజీబీఎస్‌లో ఆర్టీసీ బస్సులో మంటలు..

హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్)లో మంగళవారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. ఆగి ఉన్న ఒక ఆర్టీసీ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఆర్టీసీ సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వరాల్లోకి వెళితే.. గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మహబూబ్‌నగర్, గద్వాల వైపు వెళ్లే ప్లాట్‌ఫామ్ వద్ద నిలిపి ఉంది. ప్రయాణికులు బస్సు ఎక్కేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో బస్సులో ఉన్నవారు, సమీపంలోని ప్రయాణికులు భయంతో కేకలు వేస్తూ పరుగులు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే అక్కడే ఉన్న ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే నీళ్లు చల్లి మంటలు బస్సు మొత్తం వ్యాపించకుండా ఆర్పేశారు. సిబ్బంది సత్వర స్పందనతో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా పెను ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ఎంజీబీఎస్‌లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# సంపాదకీయం

## నీచత్వానికి నీరాజనమా

ధర్మం, సనాతనం, హిందూ, సంస్కృతి అని నిత్యం గొంతు చించుకుని, కాషాయ జెండాలతో, కండువాలతో చెలరేగుతూ తిరుగుతున్న వాళ్ల గుంపు మనిషే కదా ఇతనూ! ఎందుకింత అరాచకం! హిందూరాష్ట్రం ఏర్పడాలని కోరుకుంటున్నది ఇందుకోసమేనా? ఎవరూ మాట్లాడరేమి? సంఘీయులుగానీ, బీజేపీ నాయకులుగానీ, ప్రభుత్వ పెద్దలు, యోగులు, పీఠాధిపతులు ఏమీ మాట్లాడరు. కనీసంగానైనా ఖండించరు. అదే ఇంకొక మతవ్యక్తి చేస్తే మాత్రం వీరంగం వేస్తారు. సిగ్గుండాలి. ఇలాంటి ఊరేగింపులు చేయటానికి, వాటిని చిత్రీకరించి సోషల్ మీడియాలో పెట్టడానికి! వాళ్లేమి చేస్తున్నారో అర్థమవుతోందా! దేశంలోని కోట్లాది మంది హిందువుల పేరు చెప్పుకుని, ఆ పేరు పెట్టుకుని మానవత్వానికే మచ్చ తెస్తున్న వీరి ఆగడాలను చూస్తూ ఊరుకుంటే, అవి కొనసాగుతూనే ఉంటాయి. అది ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్. అక్కడి జైలు వెలుపల పెద్దఎత్తున హిందూవాహిని సమూహం గుమిగూడి పెద్ద పెద్దగా అరుస్తూ నినాదాలిస్తున్నది. అందరూ కాషాయ కండువాలతో, జెండాలతో ఉన్నారు. జై కొడుతున్నారు. జైలు నుండి బయటకు వచ్చిన ఒక వ్యక్తిని వాళ్లు భుజాల మీదకు ఎత్తుకుని ఊరేగింపు తీస్తున్నారు. సంబరాలు చేసుకుంటున్నారు. అతను ఆనందోత్సాహాలలో ఊరేగుతున్నాడు. అతని పేరు సుశీల్ ప్రజాపతి. హిందూ యువ వాహిని మాజీ నేత. ఇతడేం స్వాతంత్ర్య సమరయోధుడు కాదు. లేదా ప్రజల సమస్యలపై పోరాడి జైలుకు వెళ్లలేదు. లేదా గొప్ప క్రికెట్‌లో వరల్డ్ కప్ మోసుకొచ్చినోడు కాదు. ఒక లైంగికదాడి నిందితుడు. బెయిల్‌పై విడుదలయిన సందర్భం అది. జైలు తలుపుల నుంచి బయటికి అడుగుపెట్టగానే పూలమాలలతో స్వాగతం పలికారు సహచరులు. హిందూవాహిని నేతలు. ఈ దృశ్యాలను వీడియో తీసి మరీ సోషల్ మీడియాలో పెట్టడంతో అది వైరల్ గా మారింది. ఒక హేయమైన నేరానికి పాల్పడిన వ్యక్తికి ఈ విధంగా హీరోలా స్వాగతం పలకడంపై అనేక మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానీ కాషాయాన్ని ధరించి అధికారం చేస్తున్న అక్కడి ముఖ్యమంత్రి యోగీ కానీ, మంత్రులు కానీ ఏమీ మాట్లాడటం లేదు. ఇంతకీ ఈ సుశీల్ ప్రజాపతి చేసిన ఘనకార్యమేమంటే, ఘజియాబాద్ కే చెందిన 'లా' చదువుతున్న విద్యార్థినికి, మాయమాటలు చెప్పి ఓ ఫ్లాటుకు తీసుకువెళ్లి, మత్తుమందు ఇచ్చి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు, చంపుతానని బెదిరించినట్లు 2025 ఆగస్టులో కేసు నమోదయింది. ఆరోపణలు రుజువు కావడంతో పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి జైలుకు పంపారు. తొమ్మిది నెలల తర్వాత మే నెల 17న ఆయనకు బెయిల్ మంజూరయింది. ఇలాంటి ఘటనలు హిందూవాహినికి కొత్తేమీ కాదు. 2017లో బరేలీలో కూడా లైంగికదాడి నేరంపై జైళ్లకు వెళ్లారు. జై హిందూ నినాదాలు చేసిన మన రాష్ట్రంలో బండి భగీరథ్ కూడా ఇదే ఆరోపణలతో జైల్లో ఉన్న విషయం మనకు తెలుసు. ఇలాంటి ఉత్సవ సన్నివేశాలు ఇంతకు ముందు కూడా జరిగాయి. బిల్కిస్ బానోపై లైంగికదాడి, కుటుంబ సభ్యుల హత్యకేసులో శిక్షపడిన నేరస్తులను విడుదల చేసినప్పుడు కూడా ఇదే హిందూ పేరు పెట్టుకున్న సంస్థలు వారిని పూలదండలతో సత్కరించిన దౌర్భాగ్య సంఘటనను చూశాం. అంతేకాదు మహిళలపై, మైనరు బాలికలపై లైంగికదాడి, జర్నలిస్టు హత్య కేసులో జైల్లో ఉన్న డేరా బాబాకు పెరోల్ ఇవ్వడం, బయట అతనికి నీరాజనాలు పలకడం చూస్తూనే ఉన్నాం కదా! అలాగే ఆశారాం బాబా జైల్లోనే ఉన్నాడు. వీళ్లంతా నీతి, ధర్మం అంటూ ప్రవచనాలు పలికేవాళ్లే. వీళ్లలాంటి వాళ్లు ఇంకో మతంలో ఉంటే 'లవ్ జిహాద్' అని మొత్తం మతాన్ని ద్వేషించే ప్రచారం చేస్తారు. కానీ హిందూవాహిని పేరుతో చలామణి అవుతున్న వీళ్లు చేస్తున్న ఈ నీచ పనులకు సంబంధించి విషయాలపై ఒక్క ఖండన కూడా చేయరు. అంటే సమర్థిస్తున్నట్లే కదా! అన్యాయం అని తెలిసినా ఎవరూ ఎందుకు మాట్లాడటం లేదు. మహిళలకు, అమ్మాయిలకు ఇవ్వాల్సిన గౌరవం, వ్యక్తుల ఆరాధనలో కొట్టుకుపోతోందా! ఆడవాళ్లు ఆదిపరాశక్తులని, దేవతలని, మా సంస్కృతిలో వారిని పూజిస్తామని చెప్పే మాటలన్నీ అబద్ధాలుగా నిలుస్తున్నాయి. వేల ఏండ్ల సంస్కృతి, నాగరి కతలుగా చెప్పే వీరి విలువల ప్రయాణం చాలా దారుణంగా కనపడుతోంది. గతంలో కంటే ఇదంతా ఈ పదేండ్లలో మహిళలపై దాడులు, లైంగికదాడులు, హత్యలు విపరీతంగా పెరిగాయని నేర గణాంకాలు వివరిస్తున్నాయి. దేశ పాలకులు ఒట్టి నినాదాలివ్వడం కాదు, మహిళల భద్రతకు కావలసిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం.


# స్వదేశంలో పకోడీలు విదేశాల్లో కొలువులా





చేద్దామంటే కొలువు రాదు.. సాగిద్దామంటే వ్యాపారం లేదు. ఇది.. ఇప్పుడు దేశంలో ఉద్యోగం, ఉపాధి కరువైన కోట్లాదిమంది గోస. బీజేపీ అధికారంలోకి వస్తే ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోడీ గారి మాటలు నమ్మిన ఈ దేశపు యువత మూడో సారి అధికారాన్ని కట్టపెడితే.. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా అంటూ మొదట్లో ఊదరగొట్టారు. తరువాత పకోడీలు అమ్ముకోవడం కూడా ఉద్యోగమేనని సెలవిచ్చారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ, స్టార్టప్ రంగాలు తీవ్రమైన 'లేఆఫ్'ల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. నిన్నమొన్నటి వరకు ఐటీ ఉద్యోగం అంటే ఒక హోదా, విలాసవంతమైన జీవితం, ఆర్థిక భద్రతకు కేరాఫ్ అడ్రస్‌గా భావించేవారు. కానీ, నేడు ఏ క్షణంలో ఏ ఉద్యోగికి 'పింక్ స్లిప్' వస్తుందో తెలియని ఉత్కంఠ భరిత, భయాందోళన వాతావరణం నెలకొంది. ఈ తరుణంలో మన ప్రధాని యువతకు విదేశాలలో ఉద్యోగాలంటూ కొత్త పల్లవి అందు కున్నారు. తన విదేశీ పర్యటనలే అందుకంటు తేనె పలుకులు పలుకుతు న్నారు. ఆయన మాటలు వింటే 'స్వదేశంలో పకోడీలు.. విదేశాల్లో కొలువులు' అన్న చందంగా ఉన్నాయి. విదేశాలలో భారతీయ యువతకు ఉద్యోగాల కల్పన కోసమే తాము దౌత్య సంబంధాలను నెరుపుతున్నామన్న ప్రధాని ప్రకటన... దేశంలో వేళ్లూనుకు పోయిన నిరుద్యోగ సంక్షోభాన్ని కప్పిపుచ్చే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు. వాస్తవానికి మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశంలో నిరుద్యోగ సమస్య మునుపెన్నడూ లేనంత ఆందోళనకర స్థాయికి చేరింది. తాజా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) గణాంకాల ప్రకారం, దేశంలో నిరుద్యోగిత రేటు క్రమంగా పెరుగుతూ వస్తోంది. ముఖ్యంగా 15-29ఏండ్ల మధ్య వయసున్న యువతలో నిరుద్యోగిత రేటు దాదాపు పదిహేను శాతానికి పైగా ఉండటం తీవ్రమైన సంక్షోభానికి అద్దం పడుతోంది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ శక్తులకు ధారాదత్తం చేయడం, దేశీయ సంపదను కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో పెట్టడమే లక్ష్యంగా ప్రస్తుత పాలన సాగుతుందంటే అతిశయోక్తి కాదు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ముఖ్యంగా రైల్వే, బ్యాంకింగ్, రక్షణ వంటి కీలక రంగాలలో దాదాపు 30 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయకుండా, కొన్ని వేల మందికి నియామక పత్రాలు ఇస్తూ 'రోజ్‌గార్ మేళా'ల పేరుతో ప్రధాని చేస్తున్న ప్రచారం కేవలం రాజకీయ గారడీ. నెలకు పది లక్షల మంది కొత్తగా ఉపాధి మార్కెట్లోకి వస్తుంటే, ప్రధాని విదేశీ పర్యటన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికే అని చెప్పడం యువతను హేళన చేయడమే అవుతుంది. దీనికితోడు దేశంలో శాస్త్ర, సాంకేతిక, వైద్య రంగాలలోని ఉత్తమ ప్రతిభావంతులు విదేశాలకు తరలిపోతుండటం దేశ భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు. విదేశీ ప్రయోజనాల కోసం స్వదేశీ మేధస్సును తరలించడాన్ని ఘనతగా ప్రభుత్వ అధినేత ప్రాజెక్ట్ చేయడం దారుణం. మన దేశ నిధులు, పన్నులతో చదువుకున్న యువత సేవలు దేశ వికాసానికి కాకుండా, విదేశీ శక్తుల లాభాల కోసం ధారపోయాల్సి రావడం పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థ రూపమే. వాస్తవానికి మోడీ గారి హయాంలో పెరిగింది పకోడీ విక్రేతలు, చౌకీదార్లు, చాయ్‌వాలాలే తప్ప.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కావు. మోడీ వల్లెవేస్తున్న 'అచ్చేదిన్'లో యువతకు ఉపాధి అవకాశాలు పెరగకపోగా, గతంలో ఉన్న ఉద్యోగాలకే దిక్కులేదని వారి లెక్కలే చెబుతున్నాయి. కేంద్రంలో బీజేపీ సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేవలం కొందరు వ్యాపారులు లక్షల కోట్లకు పడగలెత్తుతుంటే.. ధరల కాడి మోయలేక సామాన్యుల వెన్ను విరుగుతోంది. గణాంకాల ప్రకారం.. గత పదేండ్లలో సంఘటిత రంగంలో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా తగ్గాయి. దేశంలో ప్రతినెలా పదిహేను లక్షల మంది కొత్తగా ఉద్యోగాల కోసం క్యూ కడుతున్నారు. దీనివల్ల ప్రతీచోటా పోటీ తీవ్రమైంది. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఒక్కో పోస్టుకు వేల సంఖ్యల్లో నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. ప్రపంచంలోనే రెండవ అతి వేగంగా పెరిగే ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి అని గొప్పగా చెప్పుకుంటున్న దేశంలో ఉపాధి పరిస్థితి ఈ రకంగా అడుగంటడం ఘోరాతి ఘోరం. ప్రస్తుతం దేశంలో ఉన్నత విద్యావంతులైన యువతలో నిరుద్యోగిత రేటు ఆందోళనకరంగా ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ, ఖాళీగా ఉన్న లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం, కునారిల్లుతున్న ప్రభుత్వ విద్యా, వైద్య రంగాలు నిరుద్యోగాన్ని మరింత పెంచుతున్నాయి. యువతకు కావలసింది విదేశాల్లో ఉపాధి వెతుక్కునే 'వలస దౌత్యం' కాదు. స్వదేశంలోనే గౌరవప్రదమైన వేతనంతో కూడిన శాశ్వత ఉద్యోగ అవకాశాలు. విదేశీ పర్యటనల ప్రచార ఆర్భాటాలు దేశీయ ఆకలి కేకలను, నిరుద్యోగ సెగలను దాచలేవు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విధానాలను వీడి, ప్రభుత్వ రంగ బలోపేతం, దేశీయ పారిశ్రామికీకరణ, శ్రామిక పక్షపాత ఆర్థిక విధానాల ద్వారా అంతర్గతంగానే ఉద్యోగ విప్లవాన్ని తీసుకురావాలి.

# ప్రతి కథా ఏకలవ్యుడి బొటన వేలే





'ఎస్టీ కాలనీ' అని పిలవబడే ఒక ఎరుకుల సమూహాన్ని 'ఏకలవ్య కాలనీ'గా పిలుచుకోవడం వెనుక ఆ ఊరి యువత ఆలోచన బైటి నుంచి చూస్తే సాధారణమైనదిగా కనపడవచ్చు. కానీ పలమనేరు బాలాజి 'ఏకలవ్య కాలనీ -- ఎరుకల జీవనగాథలు' పుస్తకం చదివినాక ఆలోచిస్తే ఆ ప్రయత్నం మామూలుది కాదు అనిపిస్తుంది. స్వతంత్ర భారత దేశంలో మూలవాసులైన గిరిజనులపై వారి వారి జీవన విధానాల ఆధారంగా రాజ్యం రాసిన నెగెటివ్ హిస్టరీని రీరైట్ చెయ్యాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తాయి ఈ పుస్తకంలోని కథలు.దఅడవి తీరప్రాంతాన, వ్యవసాయ ప్రధానంగా జీవనం సాగిస్తున్న ఒక ఆదిమ సమాజం దొంగలుగా చిత్రించబడటం ఒక కుట్ర. ఒక సమూహాన్నే వెలి వేయడం, నిర్లక్ష్యంగా పక్కన పెట్టడం ఒక వ్యూహం. అందులో భాగంగానే పాలకుల తీరు, ఇతర సమాజాల అణచివేత ఒక పథకం ప్రకారం జరుగు తున్నదని మనకు అర్థం చేయిస్తుంది ఈ పుస్తకం. ఈ కథల్లో ఒక కాలేజీ కుర్రాడు కొత్త ఫోను పట్టుకుని కాలేజీకి వెళ్తే "యాడ కొట్టుక్కొస్తివిరా ఇంత కొత్త ఫోను" అని ప్రశ్నిస్తుంది ఇతర సమాజం. అదే కథలో మరోచోట "మీకే మప్పా, మీరు దేవుడి బిడ్డలు. రిజర్వేషన్లున్నాయి" ఎత్తి పొడుస్తుంది. మరి స్వతంత్ర స్వర్ణోత్సవ సమయానికి ఈ పాత్ర తండ్రి ఎలా జీవించి వుంటాడు? ఎన్ని అవమానాల్ని ఎదుర్కొని వుండివుంటాడు? ఆ ముందు తరం ఏ మానసిక వేదనని మోస్తూ దాన్ని నేటి తరానికి వారసత్వంగా ఇచ్చి వుంటుంది? "అభివృద్ధి, మార్పు, సమానత్వం అనేవి రావడానికి ఇంకా ఎన్నేళ్ళు వెయిట్ చెయ్యాలి సార్?" అని మరో చోట ప్రశ్నిస్తుంది ఇదే కథలో మరో పాత్ర. ఈ మాటలో వెయిటింగ్ పట్ల అసహనం కనిపిస్తుంది. ఇది తరాల నిరీక్షణ. ఈ పుస్తకంలో ఒక చోట ఆ ఎస్టీ కాలనీలో ఒక దృశ్యం పాఠకుడికి ఇలా ఎదురవుతుంది: "గుడి పక్కనే ఒక మొండి గోడల ఇల్లు... తలుపు సగం ఊడిపోయి, ఎప్పుడూ మూయాల్సిన అవసరమే లేనట్టు. బయటే నులక మంచం పైన ఒక సగం మనిషి కూర్చునో లేదా పడుకునో ఉంటాడు. పగల్లో కానీ, రాత్రుల్లో కానీ అతడు నిద్రలోకి వెళ్ళి వస్తుంటాడు. మెలకువలో కూర్చుని గుడ్డ పేలికలతో తాడు పేనడమో, వెదురు దబ్బల్తో తట్టో, బుట్టో, చాటో అల్లడమో చేస్తుంటాడు. రాత్రని, పగలని అతడికి స్పృహ ఉండదు. వానా, చలి, ఎండా ఏ తేడా తెలీదు. అతడి లోకం అతడిదే." ఈ వర్ణనతో అక్కడి దృశ్యం క్రమక్రమంగా మనకు స్పష్టమవుతూ కనిపిస్తూ వుంటుంది. అక్కడి మనుషుల జీవన విధానం, అక్కడి పరిస్థితులూ ఒక్కొక్కటిగా మనకు అర్థమవుతూ వుంటాయి. ఇందులో ఆ "సగం మనిషి"ని మనకు చెప్పడానికి రచయిత అక్కడి మైన్యూట్ ఇష్యూస్‌ని కథలోకి తీసుకురావడాన్ని అభినందించకుండా వుండలేం. ఇలా చెప్పాలంటే ఆ రచయిత కచ్చితంగా ఆ కాలనీలో నివసించే వ్యక్తే అయి వుండాలి. లేదా అక్కడ జీవితాలతో ప్రత్యక్ష అనుబంధాలను కలిగి వుండాలి. లేకపోతే ఈ విధమైన నెరేషన్ వీలుకాదు. ఇందులో ఒక పాత్ర మనతో చెప్తుంది: "ఒకరి బాధలు ఒకురికి చెప్పుకోవల్లంటే ఒకరి కష్టానికి ఒకురు రావల్లంటే అంతా ఒక్కచోట వుంటే మంచిది కదా వదినా" అని. ఎవరి బతుకు బాధల్లో వాళ్ళు ఎవరికి వారై వేరై పలుచోట్లకు పోతుంటే, ఎదురైన పీడనని ఎదుర్కోవడం సాధ్యం కాదనే స్పృహ అంతర్లీనంగా ధ్వనిస్తుందీ మాటల్లో. "పందుల్ని మేపినా, గాడిదల పైన ఉప్పు అమ్మినా, తట్టా బుట్టా అమ్మినా, యెర్రమన్ను, ముగ్గుపిండి అమ్మినా మనల్ని అడిగేవోడు లేదు. మన కాళ్ళపైన మనం నిలబడి మన కష్టం తింటూ ఉండామే కానీ ఉన్నప్పుడు తిని, లేనప్పుడు పస్తయినా వుండామే కానీ ఏ పొద్దూ ఎవరి సొత్తుకు అయినా పోతాండామా," అని అదే పాత్ర చెప్తూన్నపుడు మనకి ఆ మనుషుల బతుకు చిత్రాలు కనిపిస్తాయి. వృత్తులు స్పష్టమవుతాయి. కష్టాలు, కన్నీళ్ళు, బాధలు, బరువులూ అర్థమవుతాయి. "ఇప్పుడు వాళ్ళందరూ ముసలి వాళ్ళయిపోయారు, వాళ్ళను కదిలిస్తే చాలు కన్నీళ్ళు జలజలా నేల రాల్తాయి. బతుకుదారులు వేరైనా వాల్లందరివీ కంటికి కడవెడు కన్నీళ్ళు నింపుకున్న కతలే" అని రచయితే ఒక చోట అంటాడు. అతని మాటల్లో ఆ నేలరాలిన కన్నీళ్ళని రికార్డు చెయ్యాలనే తపన కనిపిస్తుంది. ఈ వ్యథలు బయటి ప్రపంచానికి తెలియచెప్పాలన్న సంకల్పం కనిపిస్తుంది. ఇదా మన భారతం అని ఎవరినో ప్రశ్నిస్తున్నట్టనిపిస్తుంది. 'ఏకలవ్య కాలనీ' సంపుటిలోని కథలన్నీ ఒక ప్రశ్నతో ముగుస్తాయి. ముగిసిన తరవాత పాఠకునిలో ఒక అలజడికి, ఆలోచనకి కారణమవుతాయి. ఈ ప్రశ్నలన్నీ పాఠకుడిలో ఒక మెలకువని కలిగిస్తాయి. అంటే కథ ముగిసిన తరువాత మథనం ప్రారంభమవుతుంది. అదే కదా సాహిత్యం అంతిమ లక్ష్యం. ఆ పని సులభంగా చేస్తాయీ కథలు. ఇదంతా ఎందుకు చెప్పాల్సొన్నదంటే: ఇవన్నీ ఎరుకల కథలు. ఇంతదాకా ఎవరూ తడమనివి. తడిమినా ఇంత లోతుల్లోంచి చెప్పినవి కాదు. పలమనేరు బాలాజీ ఇప్పటికే కథకునిగా, కవిగా అందరికీ పరిచయమైనవారు. నా అంచనా తప్పు కాకపోతే ఆయన ఇంతకుముందు రాసిన పలు కథాకవిత్వాలకూ, ఈ పుస్తకానికీ స్పష్టమైన తేడా వుంది. అది అస్తిత్వ పరామర్శ. నా ఉద్దేశ్యం వాటిల్లో ఈ స్పృహ లేదని కాదు. ఇందులో బలంగా వున్నదని. ఇన్నాళ్ళూ వివక్ష, అణచివేత, పీడనలు దళితజీవితాల్లో మాత్రమే ఉన్నాయ నుకునేది సమాజం. అంటరానితనం ఒక్క దళితులకు మాత్రమే ఎదురయ్యేది అనే అవగాహన వుండేది. కానీ అంటరానితనం గిరిజన కులాల్లో కూడా ఒక ముల్లులా గుచ్చుకుంటున్నదన్న వాస్తవాన్ని చెప్పే ప్రయత్నం చేసాయి ఈ కథలు. నొప్పిని భరిస్తున్న కమ్యునిటీస్ లోంచి ప్రశ్నించడం మొదలయ్యింది అని ప్రకటిస్తున్నాయి ఈ కథలు. ఈ కథల్లో ఒక పాత్ర అంటుంది: "ఈ దేశానికి ఒక్క అంబేద్కర్ చాలడు. ఇంటికొక్క అంబేద్కర్ రావల్ల" అని. ఎనభైయ్యేళ్ళ ఆ పాత్ర అంబేద్కర్‌ని అణువణువునా జీర్ణించుకున్న ఉడుకోడు పాత్ర. "ఎరికిలోడు సేద్యం ఒక్కటే నేర్చుకుంటే సాలదు మామా, పోరాటం చెయ్యడం నేర్చుకోవల్ల, బతకాలంటే కరువుతోనే కాదు, మొండిమేఘాలతోనే కాదు, మొండి మనుషులతో, పెద్ద కులమోళ్ళతో పోరాటాలు చెయ్యడం నేర్చుకోవల్ల" అని ఉడుకోడు తోటి వారిని చైతన్యపరుస్తుంటే-- ఆ ఒక్క ఎస్టీ కాలనీకి చెందిన వారికే కాదు పీడితులందరికీ తత్వబోధ చేస్తున్నాడని మనకి ఇట్టే అర్థమైపోతుంది. "బతికేదానికి వయసుతో పనేముంది మామా, ఏ వయసోడికైనా బతకాలంటే నెత్తురు ఉడుగ్గానే ఉండల్ల. అసలు మనిషనేవాడు ఎప్పుడూ ఉడుకుడుగ్గానే ఉండల్ల," అని కుండబద్దలుకొట్టినట్టు చెప్తుంది ఉడుకోడు పాత్ర. సాహిత్యలోకంలో బలహీనంగా వున్న గిరిజన స్వరం బృందగానంగా మారడానికి గొంతెత్తిన చైతన్యస్వరమీ కథలు. కథల్లో, కవితల్లో ఇప్పుడిప్పుడే గొంతు విప్పుతున్న గిరిజన గళాలకి ఈ కథలు మార్గనిర్దేశం చేస్తాయి. వివిధ ఉపకులాలుగా వున్న అడవి బిడ్డలకు ఈ కథలు కొత్త పాఠాలు నేర్పుతాయి. ప్రతి ఉపకులం నుంచీ ఇలాంటి కథలు రావాలన్న సందేశాన్ని పంపుతాయి. ఎవరి పెయిన్‌కి వాళ్ళే అరవాలి, వాళ్ళే ఆ పెయిన్‌ని ప్రకటించుకోవాలి. అది ప్రజాస్వామ్య ప్రాథమిక లక్షణం. ఆ డెమొక్రటిక్ స్పేస్‌కి నిజమైన డెఫినిషన్‌ని ప్రకటిస్తాయి ఈ కథలు. ఇందులో ప్రతి కథా తెగిన ఏకలవ్యుడి బొటన వేలే. చెప్పిన ప్రతి సంఘటనా నేల రాలిన ఏకలవ్యుడి నెత్తుటి బొట్టే. ప్రతి అక్షరమూ వేలుని తెగ్గోయడం వెనక దాగిన కుట్రల్ని బహిర్గతం చేసేదే. అందుకే ఈ కథలు చరిత్రని తిరగ రాయాల్సిన అవసరాన్ని చెప్పకనే చెప్తాయి. ఈ కథలతో బాలాజీ ముందుండి గిరిజన స్వరాన్ని ఎత్తుకున్నందుకు అతన్ని హత్తుకోవాల్సిందే

# కన్నెపల్లి కాంగ్రెస్‌లో రచ్చ

-బెల్లంపల్లి ఎమ్మెల్యే ఆదేశాలకు విరుద్ధంగా కొత్త అధ్యక్ష ప్రకటన..
-అనుచరుడి ఏకపక్ష నిర్ణయంతో కాంగ్రెస్‌లో రగడ..
-ఎవరి మాట ఫైనల్ అన్న ప్రశ్నతో బెల్లంపల్లిలో గందరగోళం..
- ఎన్నికల ముందు గ్రూపు రాజకీయాలు ముదురు స్థాయికి చేరిక..

హంసకలం మే 26 మంచిర్యాల జిల్లా ప్రతినిధి

బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ము లాటలు మరోసారి బహిర్గత మయ్యాయి. కన్నెపల్లి మండలంలో చోటుచేసుకున్న తాజా పరిణా మాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీ స్తున్నాయి. పార్టీ శ్రేణుల్లో నెలకొన్న గందరగోళం ఒక్కసారిగా కన్నెపల్లి మండల పరిణామాలతో తారాస్థాయికి చేరింది. ఎల్లారం గ్రామంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమా వేశంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఘాటుగా స్పష్టం చేశారు. మండల అధ్యక్షుల మార్పులు ఇప్పట్లో లేవు, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల వరకు ప్రస్తుత అధ్యక్షులే కొనసాగుతారు అంటూ పార్టీ శ్రేణులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. కానీ ఎమ్మెల్యే ప్రకటనకు పూర్తి విరుద్ధంగా కన్నెపల్లి మండలంలో జరిగిన తాజా పరిణామం పార్టీ వర్గాల్లో అగ్గి రాజేసింది. ఎమ్మెల్యే అనుచరుడిగా చెప్పుకునే ఓ నాయకుడు ఏకపక్షంగా కొత్త మండల అధ్యక్షుడిని ప్రకటించడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. ఇంతకంటే సంచలన విషయం ఏమిటంటే, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను కూడా పక్కన పెట్టి ఈ ప్రకటన వెలువడటం. దీంతో కాంగ్రెస్‌లో అసలు అధికారం ఎవరిది? నిర్ణయాలు ఎవరు తీసుకుంటున్నారు? అనే ప్రశ్నలు ఇప్పుడు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఒకవైపు ఎమ్మెల్యే పార్టీ క్రమశిక్షణపై స్పష్టత ఇస్తుంటే, మరోవైపు స్థానిక స్థాయిలో నేతలు తమదే రాజ్యం అన్నట్టు వ్యవ హరించడం కార్యకర్తలను తీవ్ర అయోమయానికి గురి చేస్తోంది. పార్టీ లోపలే రెండు ధ్రువాల రాజ కీయాలు నడుస్తున్నాయన్న విమర్శలు బల పడుతున్నాయి. కన్నెపల్లి మండలంలో చోటు చేసుకున్న ఈ పరిణామం కేవలం నాయకుల మధ్య విభేదం మాత్రమే కాదని, ఇది పూర్తిస్థాయి గ్రూపు రాజకీయాల బహిరంగ ప్రదర్శనగా మారిందని రాజకీయ వర్గాలు చర్చిస్తున్నాయి. పార్టీని కిందిస్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన సమయంలోనే ఇలా పరస్పర నిర్ణయాలతో ముందుకెళ్లడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఈ రకమైన అంతర్గత కలహాలు కాంగ్రెస్‌కు పెద్ద తలనొప్పిగా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, ఒకరి నిర్ణయాన్ని మరొకరు ఖండించడం వల్ల క్షేత్రస్థాయి కార్యకర్తల్లో తీవ్ర నిరాశ నెలకొంది. హాట్ టాపిక్ హెడ్డింగ్: ఎమ్మెల్యే ఆదేశాలకే విరుద్ధంగా కన్నెపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష ప్రకటన..బెల్లంపల్లి కాంగ్రెస్‌లో అధికారం ఎవరిది? రాజకీయ రగడ ముదురు స్థాయికి చేరింది.



# రోడ్డు ప్రమాద భాదితులకు కోటి భరోసా

-డ్రైవర్ల కుటుంబాలకు రూ.కోటి బీమా సాయం..
-యూబీఐ ద్వారా ఉచిత ప్రమాద బీమా భరోసా..
-టీజీఎస్ ఆర్టీసీ..యూబీఐ చెక్కుల పంపిణీ..
-సంక్షేమమే ప్రాధాన్యం..వై నాగిరెడ్డ..

హైదరాబాద్, మే 26 ( హంసకలం వార్త )

రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్ల కుటుంబాలకు యూనియన్ బ్యాంక్ సహకారంతో టీజీఎస్ ఆర్టీసీ ఆర్థిక భరోసా ప్రకటించింది. పికెట్ డిపోకు చెందిన డ్రైవర్ సుధాకర్, పరిగి డిపో డ్రైవర్ శ్రీనివాసరెడ్డి వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఇద్దరు ఉద్యోగులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ ద్వారా ప్రమాద బీమా కవరేజీ పొందారు. ఈ పథకం కింద ఉద్యోగులు రూపే కార్డుతో అనుసంధానమైన ఖాతా కలిగి ఉండగా, ప్రమాదాల్లో మరణించిన సందర్భాల్లో రూ.కోటి వరకు బీమా ప్రయోజనం లభిస్తోంది. ఈ మేరకు మంగళవారం బస్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ ఎం రవీంద్రబాబు, రీజినల్ హెడ్ డి వెంకటేశ్వర్లు కలిసి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వై నాగిరెడ్డి మాట్లాడుతూ, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలకు సంస్థ అండగా నిలుస్తుందని తెలిపారు. ఇలాంటి బీమా పథకాలు ఆపద సమయంలో ఎంతో ఉపయుక్తమని, ప్రతి ఉద్యోగి వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని కల్పించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడీ సిహెచ్ వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, సీపీఎం ఉషాదేవి, యూనియన్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. ప్రమాద వివరాల్లోకి వెళ్తే, శ్రీనివాసరెడ్డి తన ఇంటి నుంచి విధులకు పికెట్ డిపోకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన పాల లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. అలాగే సుధాకర్ విధులకు వెళ్తున్న సమయంలో ఎదురుగా వచ్చిన బైక్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మరణించారు. ఈ రెండు ఘటనలు ఆర్టీసీ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతి కలిగించాయి..




# ఖైతలాపూర్‌లో డబుల్ బెడ్ సందడి

-ఖైతలాపూర్‌లో 62 మందికి డబుల్ బెడ్‌రూమ్ఇళ్లు
-పేదల కోసం అవసరమైతే సొంత నిధులతో హాల్..మాధవరం
-విలేకరులకు కూడా ఇళ్ల కేటాయింపు కోరిన ఎమ్మెల్యే..
-రాజకీయాలకు అతీతంగా పేదల పక్షాననే పోరాటం..

కూకట్‌పల్లి, మే 26 ( హంసకలం వార్త )

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం ఖైతలాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. అమృత్‌నగర్ తండాకు చెందిన 62 మంది నిరుపేదలకు బుధవారం ఇళ్ల పంపిణీ జరగనున్న నేపథ్యంలో అక్కడి మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ చిత్తారమ్మ బస్తీ, ఖైతలాపూర్ ప్రాంతాల్లో తొలి దశలోనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అమృత్‌నగర్ తండా వాసుల్లో గతంలో లాటరీ ద్వారా 67 మందికి ఇళ్లు కేటాయించగా, మిగిలిన 62 మంది నిరుపేదలకు ఇప్పుడు ఖైతలాపూర్‌లో ఇళ్లు కేటాయించినట్లు వెల్లడించారు. స్థానిక ప్రజలకు 10 శాతం ఇళ్ల కేటాయింపు ఉండేలా చూడాలని, విలేకరులకు కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులకు విజ్ఞప్తి చేశారు. ఫతేనగర్ ప్రాంతంలో అమృత్‌నగర్ తండా వాసులు ఖాళీ చేసిన స్థలాన్ని తిరిగి వారికే ఉపయోగపడేలా అభివృద్ధి చేసి అక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే తన సొంత నిధులతోనే ఆ హాల్ నిర్మిస్తానని ప్రకటించారు. నిరుపేదల విషయంలో రాజకీయాలు చేయొద్దని, ప్రజలకు మేలు జరిగే ప్రతి విషయంలో తాను ఎప్పుడూ ముందుంటానని మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, ఎమ్మార్వో స్వామి, ఇంజనీరింగ్, హౌసింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ శాఖల అధికారులు పాల్గొన్నారు..





# బాలానగర్‌లో కలకలం రేపిన మిస్టరీ డెత్

బాలానగర్, మే 26 ( హంస కలం వార్త )

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గౌతమ్ నగర్ ప్రధాన రహదారిపై అపస్మారక స్థితిలో పడి ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. ప్రస్తుతం మృతుడి వివరాలు తెలియకపోవడంతో అతని కుటుంబ సభ్యుల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం, ఇటీవల బాలానగర్ పోలీస్ స్టేషన్ సమీపంలోని గౌతమ్ నగర్ ప్రధాన రహదారిపై సుమారు 50 ఏళ్ల వయస్సు గల ఓ వ్యక్తి స్పృహ తప్పి పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని వెంటనే చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించి వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. అయితే పలువురు వైద్యులు చికిత్స అందించినప్పటికీ అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లేకపోవడంతో అతని పేరు, చిరునామా వంటి వివరాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని గాంధీ దవాఖాన మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టిన పోలీసులు, మృతుడి బంధువులు లేదా తెలిసిన వారు ఎవరైనా ఉంటే 8712663384 లేదా 8712663209 నంబర్లను సంప్రదించి సమాచారం అందించాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు విజ్ఞప్తి చేశారు..



# ఐకెపి వివోఏ నిరవదిక సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు



హంసకలం వార్త మే 26 మంచిర్యాల జిల్లా ప్రతినిధి

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం మందమర్రి ఎంపీడీవో ఆఫీస్ ముందు ఐకేపీ వూూా ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ(దీూా) సంపూర్ణ మద్దతు ప్రకటించింది ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ వస్తే తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడతాయని రాష్ట్రాన్ని సాధిస్తే తెలంగాణ ప్రజల బతుకులు ఆగమవుతున్నా యి గత ప్రభుత్వంలో గాని ఇప్పుడున్న ప్రభుత్వంలో గాని ఎన్నో హామీలు ఇచ్చి గద్దె ఎక్కిన ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకుంటలేవు రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వమస్తే అర నిమిషంలో అన్ని పనులు చేస్తున్నానని ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ఇప్పటికైనా నీ కనులు తెరువు మీరిచ్చిన చిన్న చిన్న హామీలు నెరవేర్చండి ఐకేపీ వూూా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లు నెరవేర్చాలని వారికి సంపూర్ణ మద్దత్తు బహుజన్ సమాజ్ పార్టీ (BSP) ప్రకటిస్తుంది ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజవర్గం అధ్యక్షులు గాజుల శంకర్, ఉపాధ్యక్షులు వీణ మతిన్ ఖాన్, మందమర్రి పట్టణ నాయకులు ఐలేను రాజు వూూా నాయకులు వనజ,కి. వెంకటేష్, వీ పావని,కామెర తుకారాం తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో రాజకీయ ఉత్సాహం

-కీలక బాధ్యతలు కావలి చంద్రయ్యకు అప్పగింత..





జగద్గిరిగుట్ట, మే 26 ( హంసకలం వార్త )

మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా జగద్గిరిగుట్ట భూదేవిహిల్స్‌కు చెందిన కావలి చంద్రయ్య చెన్నయ్య ను నియమించారు. ఈ నియామకం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌లో కీలక మార్పుగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వం నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, క్షేత్రస్థాయిలో ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని కావలి చంద్రయ్య స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మానకొండూరు శాసనసభ్యుడు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, నాగరిగారి ప్రీతంకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకంతో మల్కాజిగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలం మరింత పెరుగుతుందని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు..

# సోషల్ మీడియాలో వశీకరణ మోసాలు

-అమాయకులే టార్గెట్.. బెదిరింపులతో డబ్బుల దోపిడి..

హైదరాబాద్, మే 26 ( హంస కలం వార్త )




సోషల్ మీడియాను వేదికగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు తెరలేపుతున్నారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో వ్యక్తిగత సమస్యలకు పరిష్కారం శాంతి పూజలు ఆర్థిక కష్టాల నివారణ ప్రేమ వివాహం వశీకరణ వ్యాపార అభివృద్ధి కుటుంబ కలహాల పరిష్కారం పేర్లతో ప్రకటనలు ఇస్తూ ప్రజలను వలలో వేసుకుంటున్నారు. మొదట తక్కువ మొత్తంలో సేవలు అందిస్తామని నమ్మబలికి, తరువాత పూజా సామగ్రి, ప్రత్యేక హోమాలు, రహస్య పూజలు అంటూ భారీ మొత్తాల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. బాధితులు డబ్బులు ఇవ్వడం ఆపితే ఫోన్ కాల్స్, సందేశాల ద్వారా బెదిరింపులకు దిగుతూ కుటుంబ సభ్యులకు హాని చేస్తామని, వ్యక్తిగత ఫోటోలు, వివరాలు బయటపెడతామని భయాందోళనలకు గురిచేస్తున్నారు. ఈ మోసాల్లో నకిలీ ఖాతాలు, ఫేక్ ఫోటోలు, తప్పుడు సమీక్షలు, అనేక బ్యాంకు ఖాతాలను ఉపయోగిస్తూ సైబర్ ముఠాలు అమాయకులను టార్గెట్ చేస్తున్నాయి. ఒకే గ్యాంగ్ పలువురు పేర్లతో ఖాతాలు నిర్వహిస్తూ బాధితులను మానసికంగా వేధిస్తున్నట్లు గుర్తించారు. ప్రజలు సోషల్ మీడియాలో కనిపించే జ్యోతిష్యం, తంత్రాలు, వశీకరణ, సమస్యల పరిష్కారం పేర్లతో వచ్చే ప్రకటనలను నమ్మవద్దని పోలీసులు హెచ్చరించారు. అపరిచితులకు డబ్బులు పంపే ముందు పూర్తి స్థాయిలో ధృవీకరించుకోవాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలు, కుటుంబ వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు, యూపీఐ రహస్య సంఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని తెలిపారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని పోలీసులు తెలిపారు..

## పగతో రగిలే మనిషి చివరికి సాధించేదేమిటి

హంసకలం వార్త మే 26



ప్రతిరోజూ వార్తలు చూస్తుంటే ఒక భయంకరమైన నిజం మన కళ్ల ముందు నిలుస్తోంది. ఎక్కడో ఒక చోట హత్య...ఎక్కడో ఓ దగ్గర కుటుంబ కలహం ఎక్కడో ఓ ప్రాంతంలో ఆస్తి కోసం అన్నదమ్ముల మధ్య రక్తపాతం...ఎక్కడోఒక ఊరిలో ప్రేమ పేరుతో ప్రాణాలు తీసుకోవడం...ఎక్కడో ఒక చిన్న మాట పెద్ద కక్షగా మారి హత్యలకు దారితీయడం...మనిషి కోపంతో, పగతో,ప్రతీకారంతో చివరకు మరో మనిషి ప్రాణం తీస్తున్నాడు.కానీ, ప్రశ్న ఒక్కటే...అలా చంపితే నిజంగా పగ తీరుతుందా మనసు ప్రశాంతంగా మారుతుందా? లేక జీవితాంతం వెంటాడే మరొక చీకటి మొదలవుతుందా? ఒకప్పుడు "మనిషి" అనే పదానికి మానవత్వం అర్థం.ఇప్పుడు "నాది,నాకోసం,నా కోపం,నా ఆస్తి,నా ప్రతిష్ట" అనే స్వార్థపు గోడల మధ్య మనిషి తన మనసునే బంధించుకుంటున్నాడు. చదువు పెరిగింది...సాంకేతికత పెరిగింది...ప్రపంచం చేతిలో మొబైల్‌లోకి వచ్చేసింది.కానీ, మనిషి ఆలోచన విశాలం కాలేదు. విద్య మనిషిని విజ్ఞానవంతుడిని చేయాలి గానీ,విచక్షణ కోల్పోయే స్థితికి తీసుకెళ్లకూడదు.కానీ,నేటి పరిస్థితులు చూస్తే చదువుకున్న వారే కక్షలతో,ఈగోతో,ఆవేశంతో హత్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే...ఇప్పుడు రక్త సంబంధాలు కూడా రాక్షసత్వానికి అడ్డుకాలేకపోతున్నాయి.తండ్రిని కొడుకు చంపుతున్నాడు.అన్నను తమ్ముడు చంపుతున్నాడు.భూమి కోసం కుటుంబాలు శత్రువులుగా మారుతున్నాయి.ఆస్తి కోసం ప్రేమలు చనిపోతున్నాయి. అహంకారం కోసం అనుబంధాలు బలవుతున్నాయి.ఒక మనిషిని చంపే ముందు క్షణం పాటు కూడా "అతడూ ఒక కుటుంబానికి ప్రాణం" అన్న ఆలోచన ఎందుకు రావడం లేదు? ఒక హత్యతో రెండు జీవితాలు నాశనం అవుతాయి.చనిపోయినవాడి జీవితం ముగుస్తుంది.చంపినవాడి జీవితం జైలు గోడల మధ్య కుళ్లిపోతుంది. కానీ,నిజంగా శిక్ష అనుభవించేది మాత్రం రెండు కుటుంబాలే.పగ అనేది మొదట మనసులో పుడుతుంది.తర్వాత ఆలోచనను ఆక్రమిస్తుంది.చివరకు మనిషి మానవత్వాన్ని మింగేస్తుంది.కోపం వచ్చిన క్షణంలో మనిషి ఆలోచించడు."ఎలా గెలవాలి?" అనేదే ఆలోచిస్తాడు.కానీ,అక్కడే ఓడిపోతాడు.ఎందుకంటే హింస ఎప్పుడూ శాశ్వత పరిష్కారం కాదు. ఒక హత్య మరో హత్యకు దారి తీస్తుంది.ఒక కక్ష మరో కక్షకు పురుడుపోస్తుంది.చివరకు సమాజం మొత్తం భయంతో, అనుమానాలతో జీవించే పరిస్థితి వస్తుంది.నేటి సినిమాలు,సోషల్ మీడియా,రాజకీయ ద్వేష ప్రచారాలు కూడా కొంతవరకు ఈ ఆవేశ సంస్కృతిని పెంచుతున్నాయనే విమర్శలు ఉన్నాయి."రివెంజ్" ను హీరోయిజంగా చూపించడం, కోపాన్ని ధైర్యంగా చూపించడం, హింసను శక్తిగా చూపించడం యువత మనసులపై ప్రభావం చూపుతోంది.నిజ జీవితంలో మాత్రం ప్రతీకారం ఎప్పుడూ విజయగాథ కాదు...అది జీవితాలను మట్టిలో కలిపే విషాదగాథ.మరో ప్రమాదకర అంశం ఏమిటంటే...మనుషులు ఇప్పుడు మాట్లాడుకోవడం మానేశారు.చిన్న సమస్య వచ్చినా చర్చించకుండా నేరుగా శత్రుత్వానికి వెళున్నారు. ఓపిక తగ్గిపోయింది.వినే మనసు తగ్గిపోయింది."నేనే కరెక్ట్" అనే అహంభావం పెరిగింది.అక్కడే కుటుంబాలు,స్నేహాలు,సమాజం విరిగిపోతున్నాయి.ప్రతి హత్య సమాజానికి ఒక హెచ్చరిక. మనిషిలో మానవత్వం తగ్గిపోతోందనే సంకేతం.సంబంధాల విలువ కరిగిపోతోందనే దానికి నిలువెత్తు నిదర్శనం.చట్ట భయం కన్నా కోపం పెద్దదైపోతోందనే వాస్తవం.కానీ,ఇంకా ఆలస్యం కాలేదు.పిల్లలకు చదువు మాత్రమే కాదు,మనుషుల విలువ కూడా నేర్పాలి.కుటుంబాల్లో సంభాషణలు పెరగాలి.సమాజంలో సహనం పెరగాలి.వివాదాలకు చట్టబద్ధ పరిష్కారాలపై నమ్మకం పెరగాలి.ముఖ్యంగా "చంపితే సమస్య ముగుస్తుంది" అనే ప్రమాదకరమైన భావనను సమాజం పూర్తిగా తిరస్కరించాలి.ఎందుకంటే ఒక మనిషిని చంపడం ద్వారా ఎవరూ గొప్పవారు కాలేరు.క్షమించే వాడే గొప్పవాడు.ఆవేశాన్ని అదుపు చేసుకునేవాడే నిజమైన బలవంతుడు.మనిషిని మనిషిగా చూడగలిగినప్పుడే సమాజం మళ్లీ ప్రశాంతంగా మారుతుంది.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య

హంసకలం వార్త మే 26



వరి ధాన్యం కొనుగోలు, రవాణా,నిల్వ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని లక్సెట్టిపేట, దండేపల్లి మండలాలలో పర్యటించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లక్సెట్టిపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంను సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియను పరిశీలించారు. దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్,రాధాకృష్ణ రైస్ మిల్ గోదాములను సందర్శించి లారీల ద్వారా తీసుకొచ్చిన ధాన్యం దిగుమతి పనులను పరిశీలించారు. ధాన్యం నిల్వ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులు,రైస్ మిల్ నిర్వాహకులకు సూచించారు.అనంతరం జన్నారం మండలంలోని సింగరాయిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మణికంఠ రైస్ మిల్,గోదాములో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సక్రమంగా నిల్వ చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు కలగకుండా రవాణా, దిగుమతి ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.దండేపల్లి గ్రామ పంచాయతీలో ఆర్‌సెటి(రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు నిర్వహిస్తున్న మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి,తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డీపీఎం,ఏపీఎం,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కష్టాలకు చెక్.. రంగంలోకి సీపీ

-గచ్చిబౌలి పనులపై సీపీ సీరియస్..

సైబరాబాద్, మే 26 ( హంస కలంవార్త )

గచ్చిబౌలి ఐఐఐటీ జంక్షన్ వద్ద కొనసాగుతున్న భారీ అభివృద్ధి పనులను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఐటీ కారిడార్‌లో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు నిర్మిస్తున్న బహుస్థాయి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల పనుల పురోగతిపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. జంక్షన్ పరిసరాల్లో ట్రాఫిక్ పరిస్థితులను స్వయంగా పరిశీలించిన డాక్టర్ ఎం. రమేష్, నిర్మాణ పనుల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ మళ్లింపులు సమర్థంగా అమలు చేయాలని, ప్రత్యామ్నాయ రహదారులను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. వాహనాల రాకపోకలు ఎక్కడా నిలిచిపోకుండా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. ప్రమాదాలకు తావులేకుండా ప్రధాన ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు, తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన చోట్ల ట్రాఫిక్ సిబ్బందిని పెంచి ప్రజలకు ఇబ్బందులు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టు పనులు నిర్ణీత గడువులో పూర్తి కావాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ ఎం. రమేష్



స్పష్టం చేశారు. ప్రజల భద్రతే అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, సిఎంసి ఇంజినీరింగ్ విభాగ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

# బక్రీద్ వేళ వ్యర్థాలపై పోలీస్ నిఘా

-ఈద్‌గాహ్‌ల వద్ద స్పెషల్ క్లీనప్ డ్రైవ్..

-రోడ్లపై చెత్తేస్తే కఠిన చర్యలు..

సైబరాబాద్, మే 26 ( హంస కలంవార్త )

రాబోయే బక్రీద్ పండుగను ప్రశాంతంగా, పరిశుభ్రంగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. పురపాలక, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖల అధికారులతో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, స్టేషన్ హౌస్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా ఈద్‌గాహ్‌లు, మసీదులు, నివాస ప్రాంతాల వద్ద జంతు వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మందమైన నల్ల పాలిథిన్ కవర్లలో సేకరించాలని నిర్ణయించారు. వాటి తరలింపుకు ప్రత్యేక వాహనాలు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. రోడ్లు, ప్రజా ప్రదేశాల్లో పరిశుభ్రత కోసం నీటి ట్యాంకర్లు, పారిశుధ్య సిబ్బందిని భారీగా మోహరించాలని ఆదేశించారు. దుర్వాసన నివారణకు అవసరమైన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ వినియోగించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత విషయంలో ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని, అధి



కారులు సూచించిన విధంగా వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక అధికారులను నియమించి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించాలని ఆదేశించారు. సమావేశంలో సుధీంద్ర, ముత్యం రెడ్డి, సాయి మనోహర్, సంజీవ్‌తో పాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

# బస్ భవన్‌లో కళా విజేతల సన్మానం

-కళతో రోడ్డు భద్రత సందేశం..

-విజేతలకు నగదు బహుమతులు..

-ఆర్ట్ ఫర్ లైఫ్ కు భారీ స్పందన..

-ప్రమాదాలపై కళాకారుల హెచ్చరిక..

హైదరాబాద్, మే 26 ( హంస కలంవార్త )

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 డేస్ ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా టీజీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ట్ ఫర్ లైఫ్ సందేశాత్మక కళా పోటీల విజేతలకు టీజీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్, ఎండీ వై. నాగిరెడ్డి మంగళవారం బస్ భవన్‌లో బహుమతులు అందజేశారు. రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై కళాకారులు తమ సృజనాత్మక చిత్రాలతో సమాజానికి బలమైన సందేశం అందించారని ఆయన ప్రశంసించారు. కళకు అపారమైన శక్తి ఉంది.. మాటలకంటే ఒక చిత్రం ప్రజల మనసులను వేగంగా తాకుతుంది. రోడ్డు భద్రత వంటి అత్యంత కీలకమైన అంశాలపై కళాకారులు తమ కుంచెతో ప్రాణం పోసి సమాజాన్ని ఆలోచింపజేశారు అని వై. నాగిరెడ్డి పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే కార్యక్రమాల్లో ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. పెయింటింగ్ విభాగంలో 35 మంది, స్కెచింగ్ విభాగంలో 21 మంది, శిల్పకళా విభాగాల్లో పలువురు కళాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకు రావడంలో కళాకారుల పాత్ర ప్రశంస



నీయమని ఎండీ అభిప్రాయపడ్డారు. పోటీల్లో భారతి కర్ ప్రథమ బహుమతి రూ.20 వేలును, వుయ్యూరి దుర్గారావు ద్వితీయ బహుమతి రూ.10 వేలును, సూరం సంపత్ కుమార్ తృతీయ బహుమతి రూ.5 వేలును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కుశ్రో షా ఖాన్, సిహెచ్. వెంకన్న, సుధాపరిమళ, డాక్టర్ ఏ. శ్రీనివాస కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# మానవత్వం చాటిన నరసింహ యాదవ్

బోయిన్‌పల్లి, మే 26 ( హంస కలంవార్త )

ఓల్డ్ బోయిన్‌పల్లి సమతా నగర్ ప్రాంతానికి చెందిన వసీం ఖాన్ ఉపాధి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మానవత్వంతో స్పందించారు. కుటుంబ పోషణ కోసం స్థిరమైన ఆదాయం అవసరమని భావించి, జీవనోపాధికి ఉపయో గపడే విధంగా తోపుడు బండిని అందజేయడంతో పాటు ఆర్థిక సహాయం కూడా చేశారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ముద్దం నరసింహ యాదవ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వసీం ఖాన్ కుటుంబానికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. తోపుడు బండి అందుకోవడంతో వసీం ఖాన్ ఆనందం వ్యక్తం చేస్తూ, తన కుటుంబానికి ఇది ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. కష్టకాలంలో ఆదుకున్న ముద్దం నరసింహ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దం మహేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి



పాల్గొని సహకరించారు. స్థానికులు మాజీ కార్పొరేటర్ సేవాభావాన్ని అభినందించారు..

# ఖైతలాపూర్‌లో మంత్రి స్వాగత ఏర్పాట్లు

కూకట్‌పల్లి, మే 26 ( హంస కలంవార్త )

కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారాయి. జిల్లా ఇన్‌ఛార్జ్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా ఖైతలాపూర్ గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన 62 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఫతేనగర్ అమృత్ తండాకు చెందిన నిరుపేద కుటుంబాలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. మంత్రి రాక సందర్భంగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు భరత్ నగర్ కాలనీ బ్రిడ్జి వద్ద ప్రారంభమయ్యే ర్యాలీ భరత్ నగర్ ఫ్లైఓవర్, పీజేఆర్ గ్రౌండ్, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయ రోడ్డు, కూకట్‌పల్లి కాంగ్రెస్ కార్యాలయం మార్గంగా ఖైతలాపూర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వరకు కొనసాగనుంది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకత్వం, యువజన నాయకులు, విద్యార్థి నాయకులు, మైనారిటీ, ఎస్సీ, బీసీ విభాగాల నాయకులు, సేవాదళ్



కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# విద్యార్థి ఉద్యమ నేతకు రాష్ట్ర స్థాయి బాధ్యత

హైదరాబాద్, మే 26 ( హంస కలంవార్త )

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆదేశాల మేరకు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేష్ ప్రకటించిన రాష్ట్ర కమిటీలో జేఎన్టీయూ హైదరాబాద్‌లో పీహెచ్‌డీ పరిశోధన చేస్తున్న యువ నాయకుడు చల్ల రామకృష్ణ రెడ్డిని బీజే వైఎం తెలంగాణ రాష్ట్ర పర్యటన మరియు పర్య వేక్షణ కన్వీనర్‌గా నియమించారు. ఈ నియామ కంపై జేఎన్టీయూ ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఏబీవీపీ, బీజేవైఎం నాయకులు, యువ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. చల్ల రామకృష్ణ రెడ్డి గతంలో ఏబీవీపీలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సెల్ కో-కన్వీనర్‌గా, గ్రేటర్ హైదరాబాద్ సిటీ టెక్నికల్ సెల్ కన్వీనర్‌గా, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ ఇంజనీరింగ్ విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు. స్కాలర్‌షిప్ బకాయిల విడుదల, విద్యార్థి సమస్యల పరిష్కారం, ఇంజనీరింగ్ కళాశాలల బంద్‌లు, బైకాట్లు, ర్యాలీలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారు. గత రెండు సంవత్సరాలుగా బీజేవైఎం రాష్ట్ర ఇంటెలెక్చువల్ అండ్ ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్‌గా సేవలందించిన ఆయన, ఆర్‌ఎస్ఎస్ సంఘ కార్యకర్తగా పలు రాష్ట్ర స్థాయి కార్యక్రమాలను సమన్వయం చేశారు. ఈ సందర్భంగా చల్ల రామకృష్ణ రెడ్డి మాట్లా డుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యత అప్పగించిన ఎన్. రామచందర్ రావు, కుందే గణేష్, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బీజేపీ, బీజేవైఎం సిద్ధాంతాలను గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు యువతలోకి తీసుకెళ్తానన్నారు. విద్యార్థులు, యువత, రైతులు, ఉద్యోగులు, పరిశోధకులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెన్ అండ్ పేపర్ అనే ఆయుధంతో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సమాజ సేవలో ముందు ంటానని స్పష్టం చేశారు. అంత్యోదయ సిద్ధాంతాన్ని



ప్రతి ఇంటికి చేర్చేందుకు అహర్నిశలు శ్రమి స్తానన్నారు. ఈ నియామకంపై కుమార్ యాదవ్, పితాని సందీప్, రంజిత్, విశాల్, జయరాం, సాయిరామ్, విశ్వజిత్, మనీష్ తదితరులు చల్ల రామకృష్ణ రెడ్డిని అభినందించారు..

# రోడ్లు..డ్రైనేజీపై జగన్ ఫైర్

జగద్గిరిగుట్ట, మే 26 ( హంస కలంవార్త )

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని కూన మహాలక్ష్మి నగర్‌లో నెలకొన్న భూగర్భ మురుగునీటి కాలువలు, సిమెంట్ రహదారుల సమస్యలపై మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. కాలనీలో పర్యటించిన ఆయనకు స్థానికులు తమ ఇబ్బందులను వివరించి వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా కొలుకుల జగన్ మాట్లాడుతూ కాలనీలో పెండింగ్‌లో ఉన్న భూగర్భ మురుగునీటి కాలువలు, సిమెంట్ రహదారుల పనులను త్వరితగతిన పూర్తి చేయించేలా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు



వేగవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పాదయాత్రలో మహంకాళి వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, దుర్గయ్య, నరసింహ, దుర్గేష్‌తో పాటు బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ప్రజల కష్టాల్లో తోడైన చెన్నూర్ నేత

-విమర్శలు కాదు..ప్రజలకు అండగా దుర్గం అశోక్..
-బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత..
-పేదల కష్టాల్లో నిలిచిన చెన్నూర్ నాయకత్వం..
-గ్రామాల్లో అందుబాటులో ఉండేవారే నిజమైన నాయకులు..

హంసకలం వార్త మే 26 మంచిర్యాల, జిల్లా ప్రతినిధి

రాజకీయాలు అంటే కేవలం విమర్శలు, ఆరోపణలు మాత్రమే కాదని.. ప్రజల కష్టసమయంలో వారి పక్కన నిలబడి ఆదుకోవడమే నిజమైన నాయకత్వమని చెన్నూర్ నియోజకవర్గంలో మరోసారి చర్చకు వచ్చింది. మంచిర్యాల జిల్లా భీమారం మండలం కొత్తపెల్లి గ్రామంలో విషాదంలో ఉన్న కుటుంబాలకు చెన్నూర్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర వర్గ సభ్యుడు దుర్గం అశోక్ ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన అరకటు మధుకు రూ.2 వేల సహాయం, దుర్గం పోసుకు రూ.5 వేల దినకర్మ సహాయం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధలో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెబుతూ ఎలాంటి అవసరం వచ్చినా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాజకీయ నాయకుడు అంటే ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే వ్యక్తి కాదని, ప్రజల కష్టస మయంలో గ్రామాల్లో తిరుగుతూ అందుబాటులో ఉండి పేద ప్రజలను కాపాడుకునే వ్యక్తే నిజమైన నాయకుడని అభిప్రాయపడ్డారు. విమర్శలు చేయడం సులభమే కానీ బాధలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. పేద ప్రజలకు అండగా నిలబడి వారి కన్నీళ్లు తుడవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని, అలాంటి సేవాభావం ఉన్నప్పుడే రాజకీయాలకు విలువ ఉంటుందని స్థానికులు తెలిపారు. దుర్గం అశోక్ చేసిన సహాయంపై గ్రామ ప్రజలు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ ఆకుదరు, లకుంట శంకర్, కొత్తపెల్లి గ్రామ ఉపసర్పంచ్, గ్రామ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఖబర్దార్ కొప్పుల ఈశ్వర్-నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు

-ప్రజల మధ్య ఉంటున్న ప్రజా ప్రతినిధిని నేను
-మాజీ మంత్రి కొప్పుల పై మంత్రి అడ్లూరి ఫైర్

హంసకలం వార్త మే 26

ప్రజల కోసం పనిచేస్తున్న తనపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్యులపై మోయలేని భారం పడుతుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సంక్షేమాన్ని మరిచిపోయారని మంత్రి అడ్లూరి అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా భవన్ నిర్మాణం చేసుకుంటే కేటీఆర్, హరీష్ రావులు జన్వాడలో ఫామ్ హౌస్ నిర్మాణం చేసుకున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్




ఏనాడు విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేయలేదని మంత్రి అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో సంక్షేమానికి ఒక వసతిగృహం నిర్మించలేదని మంత్రి ఆరోపించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ధర్మారం మండలంలోని మిగులు భూములను పేద ప్రజలకు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు.ఇప్పటికే ధర్మారం మండలంలోని బొమ్మ రెడ్డి పల్లి లో 72 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జాదారుల కబంధ హస్తాల నుంచి విడిపించామని నర్సింగాపూర్ లో అనర్హుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను తీసుకొని పేద ప్రజలకు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. 2023 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్నానని మంత్రి అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని ప్రజల పక్షాన ఉన్న తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న ఈశ్వర్ కు హితబోధ చేస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

# రైతులకు సాగునీరు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం

-జిల్లాల్లో సాగునీటి రంగానికి ప్రాధాన్యత
-ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
-మంత్రి జూపల్లి కృష్ణారావు

హంసకలం వార్త మే 26



నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని, భూ సేకరణ పనులను రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని పాలమూరు రంగారెడ్డి వటేం 8వ ప్యాకేజ్ హౌస్ గెస్ట్ హౌస్ లో నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో కొనసాగుతున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల కేఎల్ఐ, డిండి, ఉమామహేశ్వరం బాలెన్సింగ్ రిజర్వాయర్, అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్, మార్కండేయ రిజర్వాయర్, కర్ణేతాండ్రా బాలెన్సింగ్ రిజర్వాయర్ లతో పాటు వివిధ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, భూ సేకరణ పనుల పురోగతిపై నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ అమరేందర్,ఇరిగేషన్ అధికారులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ప్రాజెక్టుల వారీగా జరుగుతున్న పనులు , భూ సేకరణ పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు.ముఖ్యంగా కాలువల నిర్మాణం, రిజర్వాయర్ల అనుబంధ పనులు, పంప్‌హౌస్‌ల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్ల కల్పన వంటి అంశాలపై చర్చించారు. ఇంకా భూ సేకరణలో పెండింగ్‌లో ఉన్న కేసులు, రైతులకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలను కూడా మంత్రి సమీక్షించారు. ప్రాజెక్టుల పనులు ఆలస్యం కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి పనిని గడువులోపు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా భూ సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. పరిహారం చెల్లింపుల్లో జాప్యం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరించారు. కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడం వల్ల నిర్మాణ పనులు నిలిచిపోయినట్లు తెలియజేయగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్ లకు సూచించారు. నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలు ప్రధానంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతాలు కావడంతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే వేల ఎకరాలకు నీరు అందే అవకాశం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీని ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తి కూడా గణనీయంగా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సాగునీటి ప్రాజెక్టు రైతుల భవిష్యత్తుకు బలమైన ఆధారమని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఉమ్మడి జిల్లా లోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల సందర్శనకు రానున్నట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లే ప్రధాన సమస్యల పరిష్కారానికి కావాల్సిన అనుమతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమతమ నియోజకవర్గ పరిధిలోని ఉన్న భూ సేకరణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల సమస్యలను మంత్రి వివరించారు.ఇరిగేషన్ శాఖల అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తులసి నగర్‌లో డ్రైనేజీ పనులపై ఆందోళన



అల్విన్ కాలనీ, మే 26 ( హంసకలం వార్త )

గత కొంతకాలంగా నిలిచిపోయిన డ్రైనేజీ పనుల సమస్యను స్థానికులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన తులసి నగర్ కాలనీలో స్వయంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తులసి నగర్ కాలనీలో చేపట్టిన నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు పైపులు సరిపోకపోవడంతో చివరి దశలో తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందని వివరించారు. సమస్యను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించి పనులు వెంటనే పునఃప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ రావు, ఉత్తమ్ రెడ్డి, కృష్ణ గౌడ్, రఘునాథ్ గౌడ్, రాజా శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు..

# క్రీడలు

# బిజినెస్

## ఐపీఎల్ నుంచి తప్పుకోవడం నా నిర్ణయం కాదు -యశ్ దయాల్



ఆర్‌సీబీ పేసర్ యశ్ దయాల్ ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌కు తన గైర్హాజరీపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. టోర్నీ నుంచి తప్పుకోవడం తన వ్యక్తిగత నిర్ణయం కాదని, ఆర్‌సీబీ యాజమాన్యమే ఆ నిర్ణయం తీసుకుందని చెప్పి వివాదానికి తెరలేపాడు. సీజన్ ప్రారంభానికి ముందు ఆర్‌సీబీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బోబాట్ 'వ్యక్తిగత కారణాల' వల్ల దయాల్ ఆడటం లేదని ప్రకటించారు. అయితే, దీనికి భిన్నంగా యశ్ దయాల్ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన యశ్ దయాల్, తన గైర్హాజరీకి గల కారణాలను వివరించాడు. "నేను జట్టును చాలా మిస్ అవుతున్నాను. టీవీలో వాళ్లు ఆడుతుంటే చూడలేకపోతున్నాను. అయితే నన్ను జట్టు నుంచి తొలగించలేదు, రీటెయిన్ జాబితాలోనే ఉంచారు. నా స్థానంలో మరొకరిని తీసుకోలేదు. నేను జట్టుకు ముఖ్యమైన ఆటగాడినని వాళ్లు భావిస్తున్నారేమో. ఈ సీజన్ నుంచి తప్పుకోవడం నా వ్యక్తిగత నిర్ణయం కాదు. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం కావొచ్చు, కానీ నిర్ణయం ఎప్పుడూ యాజమాన్యానిదే. ఆర్‌సీబీ ఎందుకు ఈ నిర్ణయం తీసుకుందో నాకు తెలియదు" అని దయాల్ పేర్కొన్నాడు. అదే సమయంలో ఆర్‌సీబీ యాజమాన్యంతో తాను నిరంతరం టచ్‌లోనే ఉన్నానని స్పష్టం చేశాడు. "నేను మేనేజ్‌మెంట్‌తో, డైరెక్టర్, కోచ్, దినేశ్ కార్తీక్‌తో మాట్లాడుతూనే ఉన్నాను. మా మధ్య ఎలాంటి కమ్యూనికేషన్ గ్యాప్ లేదు. అంతా స్పష్టంగానే ఉంది" అని తెలిపాడు.

## కింగ్ కోహ్లీని కలవరపెడుతున్న ప్లేఆఫ్స్ రికార్డ్స్

### - జీటీ బౌలింగ్‌తో జాగ్రత్త అంటున్న సెహ్వాగ్



ఐపీఎల్ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ రికార్డులు ఆర్సీబీ అభిమా నులను, విశ్లేషకులను కలవరపెడుతున్నాయి. లీగ్ దశలో నిలకడగా రాణించే కోహ్లీ.. ప్లేఆఫ్స్ ఒత్తిడిలో మాత్రం తీవ్రంగా తడబడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. 14 మ్యాచ్‌లలో తొమ్మిది విజయాలు, 18 పాయింట్లు, +0.78 ఆకట్టుకునే నెట్ రన్ రేట్‌తో, ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన మొదటి జట్టుగా ఆర్సీబీ నిలిచింది. ఈ క్రమంలో మంగళవారం ధర్మశాలలో జరిగే ఐపీఎల్ 2026 క్వాలిఫయర్ 1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్‌తో తలపడనున్నందున అందరి దృష్టి విరాట్ కోహ్లీపైనే ఉంది. విరాట్ కోహ్లీ ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లలో 557 పరుగులు సాధించాడు. ఈ నెల ఆరంభంలో ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన తన చివరి మ్యాచ్‌లో 58 పరుగులు చేశాడు. ఫైనల్‌కు చేరడానికి ఆర్‌సీబీకి రెండు అవకాశాలు లభిస్తుండగా ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు డిఫెండింగ్ ఛాంపియన్స్‌కు కోహ్లీ ఫామ్ కీలకంగా మారనుంది. అయితే 17 ప్లేఆఫ్ మ్యాచ్‌లలో కోహ్లీ 26.40 సగటుతో, 121.10 స్ట్రైక్ రేట్‌తో 396 పరుగులు మాత్రమే చేశాడు. ఇప్పటికైనా ప్లేఆఫ్స్‌లో కోహ్లీ పరుగుల వరద పారించాలని ఆర్సీబీ జట్టు కోరుకుంటోంది. ఇదిలా ఉండగా మంగళవారం హెచ్‌పీసీఏ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగే కీలక పోరులో డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న ఆర్‌సీబీ ఆత్మవిశ్వాసంతో క్వాలిఫయర్- 1లోకి అడుగుపెట్టనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్‌కు నేరుగా చేరుకుంటుంది. ఐపీఎల్ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ రికార్డులు ఆర్సీబీ అభిమా నులను, విశ్లేషకులను కలవరపెడుతున్నాయి. ఓడిన జట్టు టైటిల్ పోరుకు చేరుకోవడానికి మరో అవకాశం ఉంటుంది. కాగా, మొదటి క్వాలిఫయర్ మ్యాచ్ సందర్భంగా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆర్సీబీ, జీటీ జట్లలో గుజరాత్ టైటాన్స్ బౌలింగ్ యూనిట్ చాలా బలంగా ఉందన్నారు. ఎస్‌ఆర్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో భువనేశ్వర్, హేజిల్‌వుడ్ వికెట్లు తీయలేకపోవడం వల్లే ఓడిపోయారు. దానిని మర్చిపోయి ముందుకు వెళ్లాలన్నారు. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే ఆర్సీబీ చెమటోడ్చాలని సూచించారు.

## గేల్ రికార్డు బ్రేక్ చేస్తా -టీ20ల్లో 200 కొట్టేస్తా



భారత క్రికెట్ సంచలనం, ఐపీఎల్‌లో తన మెరుపు బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్న 15 ఏండ్ల వైభవ్ సూర్యవంశీ సరికొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే ఇంతవరకు ఎవరికీ సాధ్యం కాని డబుల్ సెంచరీ మైలురాయిని అందుకోవడమే తన టార్గెట్ అని ఈ బీహార్ కుర్రాడు ప్రకటించాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ లెజెండ్, యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ పేరిట దశాబ్ద కాలంగా చెక్కుచెదరకుండా ఉన్న 175 పరుగుల అత్యధిక స్కోరు రికార్డును బద్దలు కొడతానని ధీమా వ్యక్తం చేశాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'ది స్విచ్' తాజా ఎపిసోడ్‌లో వైభవ్ తన లక్ష్యాలను వెల్లడించాడు. 'నాకు టీ20ల్లో 200 పరుగులు సాధించాలని ఉంది' అని తన మనసులోని మాటను బయటపెట్టాడు. దీనిపై పీటర్సన్ స్పందిస్తూ.. 'టీ20ల్లో క్రిస్ గేల్ పేరిట 175 పరుగుల అత్యధిక రికార్డు ఉంది' అని గుర్తు చేయగా..భారత క్రికెట్ సంచలనం, ఐపీఎల్‌లో తన మెరుపు బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్న 15 ఏండ్ల వైభవ్ సూర్యవంశీ సరికొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే ఇంతవరకు ఎవరికీ సాధ్యం కాని డబుల్ సెంచరీ మైలురాయిని అందుకోవడమే తన టార్గెట్ అని ఈ బీహార్ కుర్రాడు ప్రకటించాడు. వైభవ్ ఏమాత్రం తడబడకుండా 'అవును, నేను ఆ రికార్డును బద్దలు కొట్టి 200 పరుగులు చేయాలనుకుంటున్నాను. ప్రస్తుతం టీ20 ఫార్మాట్‌లో వైభవ్ వ్యక్తిగత అత్యధిక స్కోరు 144 పరుగులుగా ఉంది.

## ఎలక్ట్రిక్ కారును ఆవిష్కరించిన ఫెరారీ



పూర్తి స్థాయి కొత్త ఎలక్ట్రిక్ కారను ఫెరారీ కంపెనీ ఆవిష్కరించింది. లూస్ అనే ఆ కారు ఖరీదు సుమారు ఆరున్నర లక్షల డాలర్లు. ఇటలీ బ్రాండ్ ఫెరారీ కంపెనీ తొలిసారి ఫైవ్ సీటర్ వాహనాన్ని తయారు చేసింది. లవ్‌ఫ్రమ్ ఏజెన్సీ సహకారంతో దీన్ని డిజైన్ చేశారు. లగ్జరీ కార్ల తయారీ కంపెనీ ఫెరారి కొత్తగా పూర్తి స్థాయి ఎలక్ట్రిక్ కారను ఆవిష్కరించింది. లూస్ అనే ఆ కారు ఖరీదు సుమారు ఆరున్నర లక్షల డాలర్లు. ఇటలీ బ్రాండ్ ఫెరారీ కంపెనీ తొలిసారి ఫైవ్ సీటర్ వాహనాన్ని తయారు చేసింది. లవ్‌ఫ్రమ్ ఏజెన్సీ సహకారంతో దీన్ని డిజైన్ చేశారు. సోషల్ మీడియాలో కొత్త ఎలక్ట్రిక్ ఫెరారీ కారుపై ప్రశంసలు కురుస్తున్నాయి. మాస్టర్‌క్లాస్ డిజైన్‌లో ఉన్నట్లు కొందరు పేర్కొన్నారు. అయితే ఎలక్ట్రిక్ కార్ల వ్యాపారంలో ప్రస్తుతం డిమాండ్ తక్కువగా ఉంది. దీంతో సూపర్ కార్లు తయారు చేసే లాంబోర్గిని, పోర్సే కంపెనీలు ప్రస్తుతం ఈవీ కార్లను అనుకున్నంత ఉత్పత్తి చేయడం లేదు. చైనా బ్రాండ్ల నుంచి తీవ్రమైన పోటీ ఉన్న నేపథ్యంలోనూ లగ్జరీ కంపెనీలు ఈవీ కార్లను లాంచ్ చేయలేకపోతున్నాయి. లూస్ అంటే ఇటలీ భాషలో కాంతి అని, ఈ కారును డెవలప్ చేసేందుకు అయిదేళ్లు పట్టిందని ఫెరారీ సీఈవో బెనడెట్టో విగ్నా తెలిపారు. లూస్ ఎలక్ట్రిక్ కారు వీల్స్‌కు ఎలక్ట్రిక్ మోటార్లు ఉన్నాయని, కేవలం 2.5 సెకన్లలో ఆ కారు 96 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని ఫెరారీ నిపుణులు చెబుతున్నారు. కారుకు సంబంధించిన అన్ని పరికరాలను ఇన్‌హౌజ్‌లోనే తయారీ చేసినట్లు చెప్పారు.

## భార్యాభర్తలకు ఒకటే పాలసీ




దేశంలోనే దిగ్గజ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి రెండు వినూత్న పాలసీలను విడుదల చేసింది. భార్యాభర్తలిద్దరికీ ఒకే పాలసీ ద్వారా భరోసా కల్పించేందుకు న్యూ జీవన్ సాథీ సింగిల్ ప్రీమియం, న్యూ జీవన్ సాథీ లిమిటెడ్ ప్రీమియం పేరిట రెండు కొత్త జాయింట్ ప్లాన్లను ఆవిష్కరించింది. జూన్ 1 నుంచి అందుబాటులోకి రానున్న ఈ పాలసీలను తీసుకోవడానికి కనీస వయసు 18 ఏళ్లు కాగా, కనీస బేసిక్ సమ్ అష్యూర్డ్ రూ.3 లక్షలుగా నిర్ణయించారు. ఇవి బీమా, పొదుపు మిళితమైన నాన్ లింక్డ్, నాన్-పార్టిసిపేట్ ప్లాన్లు. ఇందులో పాలసీ అమలులో ఉన్నంత కాలం ప్రతి వెయ్యి రూపాయల సమ్ అష్యూర్డ్‌కు ఏడాదికి రూ.70 చొప్పున గ్యారెంటీడ్ అడిషన్ అదనంగా జమ అవుతుందని ఎల్ఐసి తెలిపింది. జీవన్ సాథీ సింగిల్ ప్రీమియంలో ఒకేసారి పూర్తి ప్రీమియం చెల్లించాలి. ఇందులో 35 ఏళ్ల భర్త, 32 ఏళ్ల భార్య కలిసి 20 ఏళ్ల టర్మ్‌తో రూ.10 లక్షల సమ్ అష్యూర్డ్ పాలసీ తీసుకుంటే సుమారు రూ.8 లక్షల సింగిల్ ప్రీమియం అవుతుంది. పాలసీ కాలవ్యవధిలో భర్త మరణిస్తే రూ.10 లక్షల డెత్ బెనిఫిట్ భార్యకు అందుతుంది. పాలసీ మున్ముందుకు కొనసాగుతుంది. ఒకవేళ భార్య కూడా మరణిస్తే సమ్ అష్యూర్డ్‌తో పాటు గ్యారెంటీడ్ అడిషన్ కలిపి నామినీకి ఇస్తారు. ఒకవేళ ఇద్దరికీ ఎలాంటి రిస్క్ జరగకుండా 20 ఏళ్లు పూర్తయితే మెచ్యూరిటీ కింద బేసిక్ సమ్ అష్యూర్డ్, గ్యారెంటీ అడిషన్లు కలిపి మొత్తం రూ.24 లక్షలు చెల్లిస్తారు. మరో ప్లాన్ జీవన్ సాథీ లిమిటెడ్ ప్రీమియంలో పాలసీదారులు 5, 10, లేదా 15 సంవత్సరాల పాటు ప్రీమియం చెల్లించే వెసులుబాటు ఉంటుంది. ఉదాహరణకు 20 ఏళ్ల పాలసీ టర్మ్, 10 ఏళ్ల ప్రీమియం చెల్లింపు కాలపరిమితితో రూ.10 లక్షల సమ్ అష్యూర్డ్ తీసుకుంటే వార్షిక ప్రీమియం సుమారు రూ.1.30 లక్షలు అవుతుంది. ప్రీమియం చెల్లించే కాలంలో మొదటి వ్యక్తి మరణిస్తే డెత్ బెనిఫిట్ అందించడంతో పాటు మిగిలిన ప్రీమియంలు మాఫీ చేయబడతాయి. పాలసీ కొనసాగుతుంది. 20 సంవత్సరాల మెచ్యూరిటీ సమయానికి ఇద్దరూ క్షేమంగా ఉంటే సమ్ అష్యూర్డ్ రూ.10 లక్షలు, గ్యారెంటీ అడిషన్ రూ.18 లక్షలు కలిపి మొత్తం రూ.28 లక్షలు అందిస్తారు. ఈ రెండు ప్లాన్లలోనూ రుణ సదుపాయం, యాక్సిడెంటల్, క్రిటికల్ ఇల్‌నెస్ వంటి రైడర్లను జోడించుకునే అవకాశం ఉంది.

## హైబ్రిడ్ ఎంఎఫ్‌ల్లోకి పెట్టుబడుల వెల్లువ




హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పథకాల్లోకి పెట్టుబడులు వెల్లువెత్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకాలు రూ.1.55 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి...2025-26లో రూ.1.55 లక్షల కోట్లు. హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పథకాల్లోకి పెట్టుబడులు వెల్లువెత్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకాలు రూ.1.55 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. క్రితం ఆర్థిక సంవత్సరం (రూ.1.2 లక్షల కోట్లు)తో పోల్చితు+ 29 పెరుగుదల నమోదైంది. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో వైవిధ్యభరితమైన పెట్టుబడి వ్యూహాలవైపు ఇన్వెస్టర్లు మొగ్గుచూపడంతో హైబ్రిడ్ ఎంఎఫ్ పథకాల్లోకి పెట్టుబడుల ప్రవాహం పెరిగింది. పశ్చిమాసియాలో యుద్ధంతో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ మార్కెట్ ఒడుదొడుకుల నుంచి రక్షణనిచ్చే సమతుల్య పెట్టుబడి పరిష్కారాల కోసం పెట్టుబడిదారులు వీటిని ఎంచుకున్నారు. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో ఇన్వెస్టర్ల నుంచి హైబ్రిడ్ ఫండ్స్ మంచి ఆదరణను పొందాయని ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈవో రాధికా గుప్తా తెలిపారు. వివిధ మార్కెట్ పరిస్థితులలో స్థిరమైన పనితీరును కనబరిచే సామర్థ్యం ఉన్నందున ముఖ్యంగా 'మల్టీ అసెట్ అలొకే షన్ ఫండ్స్' బాగా ప్రాచుర్యం పొందినట్టు చెప్పారు. తక్కువ రిస్క్‌తో ఈక్విటీలలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి మార్కెట్ ఒడుదొడుకుల నుంచి రక్షణనిచ్చే సమతుల్య పెట్టుబడి పరిష్కారాల కోసం పెట్టుబడిదారులు వీటిని ఎంచుకున్నారు. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో ఇన్వెస్టర్ల నుంచి హైబ్రిడ్ ఫండ్స్ మంచి ఆదరణను పొందాయని ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈవో రాధికా గుప్తా తెలిపారు. వివిధ మార్కెట్ పరిస్థితులలో స్థిరమైన పనితీరును కనబరిచే సామర్థ్యం ఉన్నందున ముఖ్యంగా 'మల్టీ అసెట్ అలొకే షన్ ఫండ్స్' బాగా ప్రాచుర్యం పొందినట్టు చెప్పారు.మార్కెట్ ఒడుదొడుకుల నుంచి రక్షణనిచ్చే సమతుల్య పెట్టుబడి పరిష్కారాల కోసం పెట్టుబడిదారులు వీటిని ఎంచుకున్నారు. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో ఇన్వెస్టర్ల నుంచి హైబ్రిడ్ ఫండ్స్ మంచి ఆదరణను పొందాయని ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈవో రాధికా గుప్తా తెలిపారు. వివిధ మార్కెట్ పరిస్థితులలో స్థిరమైన పనితీరును కనబరిచే సామర్థ్యం ఉన్నందున ముఖ్యంగా 'మల్టీ అసెట్ అలొకే షన్ ఫండ్స్' బాగా ప్రాచుర్యం పొందినట్టు చెప్పారు.మార్కెట్ ఒడుదొడుకుల నుంచి రక్షణనిచ్చే సమతుల్య పెట్టుబడి పరిష్కారాల కోసం పెట్టుబడిదారులు వీటిని ఎంచుకున్నారు. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో ఇన్వెస్టర్ల నుంచి హైబ్రిడ్ ఫండ్స్ మంచి ఆదరణను పొందాయని ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈవో రాధికా గుప్తా తెలిపారు. వివిధ మార్కెట్ పరిస్థితులలో స్థిరమైన పనితీరును కనబరిచే సామర్థ్యం ఉన్నందున ముఖ్యంగా 'మల్టీ అసెట్ అలొకే షన్ ఫండ్స్' బాగా ప్రాచుర్యం పొందినట్టు చెప్పారు.హైబ్రిడ్ ఫండ్స్ ప్రధాన ఎంపికగా మారుతున్నాయని గుప్తా పేర్కొన్నారు. 2024-25 నాటికి హైబ్రిడ్ పథకాల నిర్వహణలోని ఆస్తులు (ఏయూఎం) రూ.8.83 లక్షల కోట్లు ఉండగా.. 2025-26 నాటికి రూ.10.35 లక్షల కోట్లకు పెరిగాయి.

# త్వరలోనే అందరికీ ఆమోద యోగ్యమైన పరిష్కారం



ఇది 'పెద్దిసమస్య మాత్రమే కాదు.. పరిశ్రమది : టి.ఎఫ్.డి.సి.ఛైర్మన్ దిల్ రాజు సింగిల్ స్క్రీన్స్ కి పర్సెంటేజ్ విషయంలో ప్రస్తుతం నెలకొన్న సమస్యని తెలుగు సినీ పరిశ్రమ పెద్దలు సోమవారం చిరంజీవి దృష్టికి తీసుకొచ్చారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, టీఎఫ్సీసీ ప్రెసిడెంట్ సురేశ్‌బాబు, నిర్మాతలు కేఎల్ నారాయణ, అల్లు అరవింద్, తెలంగాణ ఛాంబర్ ఎగ్జిబిటర్లు తదితరులు చిరంజీవితో సమావేశమయ్యారు. విషయాలన్నీ పూర్తిగా విన్న చిరంజీవి పరిశ్రమలో భాగస్వాములైన అందరికీ పూర్తి న్యాయం జరిగేలా ఉండాలని, ఒక్క సినిమా గురించో, ఒక్క సెక్టార్ గురించో ఈ చర్చ కాదని, అందరికీ ఆమోదయోగ్యంగా ఉండాలనే పరిశ్రమ కొన్ని పద్ధతులను ఏర్పరుచుకుంది అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకి హైయెస్ట్ బాడీ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అనే విషయాన్ని గుర్తు చేసి, ఆ ఛాంబర్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి వుండటం అందరికీ సముచితం తెలిపారు. ఇంతకు ముందు వేసిన వేరే కమిటీల పని తీరు, ఫలితాల పట్ల సింగిల్ స్క్రీన్స్ సభ్యులలో కొంత అసంతృప్తి, అపనమ్మకం ఉందన్న విషయం తనకి అర్థం అయ్యిందని చిరంజీవి అన్నారు. ఈ సారి ఛాంబర్ ఏర్పాటు చేసిన కమిటీ అనుకున్న గడువులో అంటే జూన్ 30 వ తేదీ వరకూ అన్ని విషయాలని పూర్తిగా పరిశీలించి ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్లు అందరికీ న్యాయం జరిగేలా పర్సెంటేజ్ మోడల్ మీద ప్రతిపాదనని చేస్తుందనే తనకు నమ్మకం ఉందన్నారు. ఆ కమిటీ సకాలంలో బాధ్యతలు పూర్తిచేసి నివేదిక ఇవ్వటానికి తనవంతు కూడా పూర్తి ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. చిరంజీవి సమయం వెచ్చించి తమకున్న సమస్యలని, భయాలని, ప్రస్తుతం సింగిల్ స్క్రీన్స్ కి వున్న పరిస్థితులని అవగాహన చేసుకుని అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇవ్వటం పట్ల సభ్యులం దరూ పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి అసోసియేషన్స్ లో వున్న మిగతా సభ్యులందరికి ఈ సమావేశం గురించి తెలియచేసి 24 గంటలలో తమ ఆమోదాన్ని తెలియచేస్తామని తెలిపారు. సమావేశం అనంతరం మీడియాతో తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ,'పర్సెంటేజ్ విధానం అనేది కేవలం 'పెద్ది మాత్రమే కాదు. మొత్తంగా పరిశ్రమది. ఈ విధానానికి సంబంధించి ఎగ్జిబిటర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను విని, వారికి చిరంజీవి మాటిచ్చారు. సమస్యని కమిటీకి అప్పగించి, ఆ కమిటీ ద్వారా రెండు రోజుల్లో పరిష్కారిస్తామని చెప్పారుఅని తెలిపారు. శ్రీధర్ మాట్లాడుతూ, 'చిరంజీవి మా సమస్యలను పూర్తిగా విన్నారు. ఇప్పటికే ఏర్పాటైన కమిటీతో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు. మేము కూడా ఎగ్జిబిటర్స్‌తో మరోసారి సమావేశమై, చర్చించి తుది నిర్ణయాన్ని చెప్తాం అని తెలిపారు.

# కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్



ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు నిర్మిస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'.దసమంత ప్రధాన పాత్రలో నందినీ రెడ్డి తెరకెక్కించిన ఈ మూవీని జూన్ 19న రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో సోమవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. సమంత మాట్లాడుతూ ,'ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను. నందినీ, రాజ్ ప్రతీ విషయంలో పర్ ఫెక్ట్‌గా ఉంటారు. 'మా ఇంటి బంగారం'లో ప్రతీ ఎమోషన్ ఉంటుంది. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది. యాక్షన్, డ్రామా, కామెడీ అన్ని అంశాలుంటాయి. జూన్ 19న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి. అభిమానులంతా గర్వపడేలా ఈ సినిమా ఉంటుంది' అని అన్నారు. 'ఒకప్పటి సమంతకి ఇప్పటి సమంతకు ఎంతో తేడా ఉంది. ఇప్పుడు ఆమె నెక్స్ట్ లెవెల్లో ఉన్నారు. యాక్షన్, కామెడీ, ఎమోషన్ ఇలా ప్రతీ సీన్‌లో అదరగొట్టేశారు. నేను కూడా సమంత అభిమానిగానే మానిటర్ ముందు కూర్చుని చూశా. కచ్చితంగా ఈ సినిమా బ్లాస్ట్ అవుతుందిఅని దర్శకురాలు నందినీ రెడ్డి చెప్పారు. రాజ్ నిడిమోరు మాట్లాడుతూ,"మా ఇంటి బంగారం' అనే పేరులోనే ఎంతో ఎఫెక్షన్, లవ్ ఉంటుంది. దాని వెనకాల డార్క్ సైడ్, పొసెసివ్ నెస్ కూడా ఉంటుంది

# అందమైన గ్రామీణ నేపథ్య ప్రేమకథ



విశ్వన్, మౌనిక, దివ్య ప్రధాన పాత్రల్లో దర్శకుడు ఎస్.ఎస్. వర్మ తెరకెక్కిస్తున్న చిత్రం 'సింగిల్ రాజు'. ఈ సినిమా టైటిల్, గ్లింప్స్ విడుదల కార్యక్రమం 'మా ఈవెంట్స్' సహకారంతో ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు దర్శకుడు, నిర్మాత వేణు ఉడుగుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా 'సింగిల్ రాజు' టైటిల్ పోస్టర్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,' ఎస్.ఎస్. వర్మ, విశ్వన్ ఇద్దరూ నాకు ఎంతో ఇష్టం. ఈ సినిమా కథ వినగానే చాలా ఆసక్తిగా అనిపించింది. ఎంతో ధృఢ సంకల్పంతో ఈ సినిమాను ప్రారంభించారు. చాలా బాగా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా పెద్ద విజయాన్ని అందుకోవాలిఅని తెలిపారు. 'వేణు ఉడుగుల సపోర్ట్ లేకపోతే ఈ సినిమా సాధ్య మయ్యేది కాదు. ఈ సినిమా కోసం నాకంటే ఎక్కువగా మా అమ్మానాన్న కష్టపడ్డారు. ప్రేక్షకులను తప్పకుండా అలరించే మంచి ఎంటర్‌టైనర్‌గా మా సినిమా నిలుస్తుందనే నమ్మకం ఉంది అని దర్శకుడు ఎస్.ఎస్.వర్మ అన్నారు. హీరో విశ్వన్ మాట్లాడుతూ,'దర్శకుడు ఎస్.ఎస్. వర్మ మేము ఎంతో ప్యాషన్ తో చేస్తున్న సినిమా. ఇదొక అందమైన గ్రామీణ నేపథ్య ప్రేమకథఅని అన్నారు. 'విలేజ్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ఈ కథలో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి అని హీరోయిన్లు మౌనిక, దివ్య చెప్పారు. ఈ చిత్రానికి పాటలు: గోరటి వెంకన్న, మిట్టపల్లి సురేందర్, ఛాయాగ్రహణం: సాయితేజ కుందారపు, నితీష్, ఎడిటింగ్: యునిక్ బొజ్జపల్లి, ప్రొడక్షన్ డిజైనర్: రాజ్ మామిడి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రాఘవేందర్ వర్మ, సీఈఓ: శివ వర్మ సుంకరి.

# 'యల్లమ్మ'కు అందుకే ఓకే చెప్పా –దేవి శ్రీ ప్రసాద్



హీరోగా తన అరంగేట్రంపై స్పందించిన డీఎస్పీ. 'యల్లమ్మ' సినిమాకు ఓకే చెప్పడానికి కారణం ఇదేనంటూ వెల్లడి. తన తండ్రి స్వగ్రామం వేదురుపాకతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న దేవి. చిన్నప్పటి జానపద కళలే స్ఫూర్తినిచ్చాయన్న సంగీత దర్శకుడు. వేణు యెల్దండి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాణంలో ఈ చిత్రం. ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ నటుడిగా అరంగేట్రం చేయనున్న సంగతి తెలిసిందే. వేణు యెల్దండి దర్శకత్వంలో 'యల్లమ్మ' అనే చిత్రంలో ఆయన హీరోగా నటిస్తున్నారు. అయితే, ఒక అగ్ర సంగీత దర్శకుడిగా ఉండి నటన వైపు ఎందుకు అడుగులు వేశారనే దానిపై డీఎస్పీ స్వయంగా స్పందించారు. తను ఈ సినిమా చేయడానికి అంగీకరించడం వెనుక ఉన్న అసలు కారణాన్ని మంగళవారం వెల్లడించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. తన తండ్రి స్వగ్రామమైన వెదురుపాకలో తాను పర్యటించిన దృశ్యాలను అందులో చూపించారు. "చిన్నప్పటి నుంచి జానపద కళల పట్ల నాలో ఆసక్తిని నింపిన అద్భుతమైన సంప్రదాయాలు, సంస్కృతి ఇదే. మా ఊరిలో జరిగే 'అమ్మోరు జాతర' వేడుకలు నాపై తీవ్ర ప్రభావం చూపాయి. 'యల్లమ్మ'కు నేను ఎందుకు ఓకే చెప్పానో ఇదే కారణం" అని డీఎస్పీ పోస్ట్‌లో పేర్కొన్నారు. చిన్నప్పుడు తన తండ్రి తమను చెన్నై నుంచి తరచూ ఈ గ్రామానికి తీసుకొచ్చేవారని, ఇక్కడి ప్రకృతి స్వచ్ఛతను ఆస్వాదించేలా చేశారని డీఎస్పీ గుర్తుచేసుకున్నారు. "మా మూలాలతో, మా వాళ్లతో సంబంధం కొనసాగేందుకు మేం ఇక్కడ అందమైన ఇల్లు కట్టుకున్నాం. సంస్కృతి, జానపద కళలు, దైవత్వం వంటి గొప్ప విషయాలను ఈ ఊరే నాకు నేర్పింది. అదే నాకు స్ఫూర్తినిచ్చింది" అని వీడియోలో వివరించారు. ఈ అనుబంధం కారణంగానే 'యల్లమ్మ' కథకు వెంటనే కనెక్ట్ అయినట్లు తెలిపారు. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వేణు యెల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా కోసం దర్శకుడు వేణు, డీఎస్పీ మధ్య తొలి సమావేశం ఏకంగా 8 గంటల పాటు సాగడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ చిత్రంలో డీఎస్పీ 'పర్శి' అనే పాత్రలో కనిపించనుండగా, సంగీతాన్ని కూడా ఆయనే అందిస్తున్నారు.

# న్యాయం కోసం పోరాడాల్సిందే



అర్జున్ సర్జా, ప్రీతి ముకుందన్, అభిరామి ప్రధాన పాత్రల్లో నటించిన మయాక్షన్ ఎంటర్‌టైనర్ 'బ్లాస్ట్ జోన్'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా విడుదల చేస్తోంది. సుభాష్ కె రాజ్ దర్శకత్వంలో ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించింది. ఈనెల 28న ఈ చిత్రం థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో సోమవారం మేకర్స్ నిర్వహించిన ప్రెస్ మీట్లో అర్జున్ సర్జా మాట్లాడుతూ, 'ఈ సినిమా నాకు ఎంతో ప్రత్యేకమైనది. మన తల్లిదండ్రులకో, మన వాళ్ళకో అన్యాయం జరిగితే న్యాయం కోసం మనం ఖచ్చితంగా పోరాడతాం. అయితే ఈ సమాజంలో ఎవరికి అన్యాయం జరిగినా పోరాడాలి అనే సందేశాన్ని ఈ సినిమా చెబుతుంది. ఎవరో వచ్చి మనల్ని కాపాడతారు అని ఎదురు చూడకుండా, మనల్ని మనం కాపాడుకోవడానికి ఏం చేయాలి, తల్లిదండ్రులుగా ఆడబిడ్డల్లో ధైర్యాన్ని ఎలా నింపాలి? వంటి అద్భుతమైన అంశాలు ఇందులో ఉంటాయి. నేను ఎన్నో సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు చేశాను. కానీ, ఈ సినిమాలో అభిరామి, ప్రీతి ముకుందన్ నాకంటే బాగా ఫైట్లు చేశారు. ప్రత్యేకంగా మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొంది, ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఈ సినిమాలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. రవి బస్రూర్ అద్భుతమైన నేపథ్య సంగీతం అందించారు. విజువల్స్ బాగుంటాయి. ఫైట్స్ చాలా కొత్తగా ఉంటాయి. ఈ సినిమాలో నా పాత్ర ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. సుభాష్ కె రాజ్ గొప్పగా సినిమాను తెరకెక్కించాడు. ఇది విభిన్నమైన చిత్రం. ప్రతి పాత్ర మీకు కనెక్ట్ అవుతుంది. ఇది మహిళా సాధికారతకు కమర్షియల్ అంశాలు జోడించి చేసిన గొప్ప చిత్రంఅని అన్నారు. 'ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. ఇలాంటి మంచి మాస్ మూవీతో మీ ముందుకు వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని నటి అభిరామి చెప్పారు. నటి ప్రీతి ముకుందన్ మాట్లాడుతూ,'ఈ సినిమా తెలుగులో ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందిఅని అన్నారు. 'నన్ను, నా కథను నమ్మి ఈ అవకాశమిచ్చిన నిర్మాత అఘోరంకి ధన్యవాదాలు. ముకుందన్ నాకంటే బాగా ఫైట్లు చేశారు. ప్రత్యేకంగా మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొంది, ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఈ సినిమాలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. రవి బస్రూర్ అద్భుతమైన నేపథ్య సంగీతం అందించారు. విజువల్స్ బాగుంటాయి. ఫైట్స్ చాలా కొత్తగా ఉంటాయి. ఈ సినిమాలో నా పాత్ర ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. సుభాష్ కె రాజ్ గొప్పగా సినిమాను తెరకెక్కించాడు. ఇది విభిన్నమైన చిత్రం. ప్రతి పాత్ర మీకు కనెక్ట్ అవుతుంది. ఇది మహిళా సాధికారతకు కమర్షియల్ అంశాలు జోడించి చేసిన గొప్ప చిత్రంఅని అన్నారు. 'ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. ఇలాంటి మంచి మాస్ అందరి అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుంది అని దర్శకుడు సుభాష్ కె రాజ్ చెప్పారు.

# భర్త ముందే సమంతకు ప్రపోజ్ చేసిన అభిమాని



'మా ఇంటి బంగారం' సినిమాతో వస్తున్న సమంత. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఊహించని ఘటన. స్టేజ్‌పైకి దూసుకొచ్చి సమంతకు ప్రపోజ్ చేసిన అభిమాని. స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న 'మా ఇంటి బంగారం' సినిమా ట్రైలర్ లాంచ్ వేడుకలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. ఓ అభిమాని హఠాత్తుగా వేదికపైకి వచ్చి భర్త ముందే సమంతకు ప్రపోజ్ చేయడం కలకలం రేపింది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిన్న జరిగిన ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి చిత్ర యూనిట్ హాజరైంది. వేదికపై సమంత భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరు మాట్లాడుతుండగా.. ఓ అభిమాని అకస్మాత్తుగా స్టేజ్‌పైకి దూసుకొచ్చాడు. నేరుగా సమంత వద్దకు వెళ్లి మోకాళ్లపై కూర్చొని, చేతిలోని పువ్వులతో ఆమెకు ప్రపోజ్ చేశాడు. ఈ అనూహ్య పరిణామానికి రాజ్ నిడిమోరు, యాంకర్ శ్రీముఖి, దర్శకురాలు నందిని రెడ్డి షాక్‌కు గురయ్యారు.వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ అభిమానిని పక్కకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, ఆ అభిమాని ఒక్క సెల్ఫీ కావాలని కోరడంతో సమంత ఎంతో ఓపికగా స్పందించారు.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037, Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449